

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



# బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధి పై దృష్టి పెట్టండి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రిని ఎంపి వేమిరెడ్డి కలిశారు. ఈ మేరకు నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ లేఖ అందించారు. అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యతను అందులో వివరించారు. బ్రిటిష్ హయాంలో బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు చాలా ప్రాధాన్యత ఉండేదని, దక్షిణ భారతదేశంలో ఒక చారిత్రక పాత్ర పోషించిందన్నారు. గతంలో అన్ని మౌలిక సదుపాయాలు కలిగి చిన్న ఇంగ్లండ్‌గా ప్రసిద్ధి చెందిందని వివరించారు. దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 420 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదే విధంగా జీతీయ రహదారి 16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు, గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20 - 25 కిమీల దూరంలో ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించారు. స్టీమ్ లోకోమోటివ్స్ ఉన్న కాలంలో బిట్రగుంట స్టేషన్ 24 గంటలు పనిచేసేదని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వనరులు ఉన్న బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేస్తే రైల్వేలకు మంచి ఆదాయం సమకూరడంతో పాటు నెల్లూరు జిల్లా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహాయపడుతుందని వివరించారు. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్)కి సంబంధించి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు. ఇన్ని వసతులు ఉన్న బిట్రగుంట రైల్వే సెంటర్‌నుసమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపి విజ్ఞప్తి చేశా రు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పంచేడు గొడవలలో పోలీసులకు ఎటువంటి సంబందం లేదు



**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలోకత్తి చైత్ర అనే మహిళను అదే గ్రామానికి చెందిన మారెళ్ళ ఆదెయ్య అనే వ్యక్తి వారి కుటుంబసభ్యులు కొట్టారని ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ గ్రామంలో రెండు గ్రూప్‌లున్నాయి.ఒకరిపైన ఒకరు ఆరోపణలు చేసుకోవడం జరిగిం దని సిఐ హైమారావు తెలిపారు. అయితే అందులో ఒక గ్రూప్ వారు కావాలని పోలీస్‌లపై కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తు న్నారని అటువంటిపైన చట్టరీత్యా చర్య తీసుకుంటామన తెలిపారు. చట్టం తనపని తాను చేసుకొని పోతుంది తప్ప ఇక్క డ ఎటువంటి పార్శియాల్టిలు ఉండవని సిఐ స్పష్టం చేశారు.

## సంగం తహసిల్దారుగా సోమ్లానాయక్



**సంగం ఆగష్టు 7 ప్రభాతవార్త :** సంగం తహసిల్దారుగా సోమ్లానాయక్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే తహసిల్దారు సోమ్లానాయక్ రెవిన్యూ సిబ్బంది. విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు అందరు సంయుక్తంగా కృషి చేయాలని సూచించారు. మండలంలోని భూసమస్యలు,రెవిన్యూ సమస్యలు పూర్తి స్దాయిలో కృషి చేయనున్నట్లు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్లకు ఆర్డీవో అవగాహన



**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** కావలి ఆర్డీవో కార్యాలయంలో కావలి డివిజన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీలార్లకు బుధవారం కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ రెవెన్యూ విషయాలపై అవగాహన కల్పించారు. కుల సర్టిఫికేట్లు, గ్రీవెన్స్ అర్జీలు తదితర వాటిపై తహశీల్దార్లకు ఆర్డీవో వివరించారు. అంకితభావంతో, చిత్తశుద్దితో, ఆరోపణలు, విమర్శలు లేకుండా బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందాలని ఆర్డీవో కోరారు. కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మంది తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోమ్ మినిస్టర్‌ను అభినందించిన పోలీస్ శాఖ



**కోవూరు,ఆగష్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర హోమ్ శాఖామాత్యులు వంగలపూడి అనిత బుధవారం విజయవాడ నుంచి తిరుపతికి వెళ్తుండగా కోవూరు జాతీయ రహదారి, నెల్లూరు గ్రాండ్ సమీపంలో ఆమెను నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాస్, కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు ఎస్సై రంగనాథ్‌గౌడ్‌లు కలిసి బొకేతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె సమీపంలో ఉన్న హోటల్‌లో తేనీరు కూడా సేవించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపాల్టీలో పన్నులు,లైసెన్స్‌లుపై ప్రత్యేక డ్రైవ్



**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని ఇంటిపన్నులు,కుళాయి పన్నులు, డ్రైట్ లైసెన్స్ పన్నులు నూరు శాతం పూర్తి చేయాలంటు ఆయా సచివాలయాల పరిధిలోని నగర కమీషనర్ రమణబాబు ఆద్వర్యంలో సచివాలయాల పంచాయితీ కార్యదర్శి,వెల్ఫేర్ అసిస్టెంట్,మహిళా పోలీసు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మరియు బిల్లు కలెక్టర్ 5 మంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇంటిపన్ను,కుళాయిపన్ను కట్టిని ఇంటిని గుర్తించి తక్షణమే పన్ను విధించాలని ఆయన సూచించారు. ఇంటిపైన రెండో అంతస్తు వున్న భవనముల కొలతల ప్రకారం ఇంటి పన్ను విదించారా లేదా పరిశీలించి లేనిచో వాటికి ఇంటిపన్ను విదించాలని చెప్పారు. డ్రైడ్ లైసెన్స్‌లు రెన్యూవల్ విషయంలో ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో ఉద్యోగుల జీతాల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని అన్నారు. ప్రతి మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## బీదరవిచంద్రతో ఎమ్మెల్యే ఇంటూరి మర్యాదపూర్వక బేటి



**నెల్లూరు వైద్యం ఆగష్టు 7 ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయప్రదాన కార్యదర్శి బీదరవి చంద్రను నెల్లూరు నగరం, మాగుంట్ లే ఔట్‌లోని వారి నివాసం నందు కందుకూరు నియోజకర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశా రు. నియోజకర్గంలోని పలు అంశాలపై వారు చర్చించారు. అనంతరం ఇంటూరు నాగేశ్వరరావును బీదరవిచంద్ర,జ్యోతి సన్మానించారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 7,ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేద్దామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ పిలుపునిచ్చారు.స్థానిక విఆర్‌సి మైదానం నుంచి గాంధీ బొమ్మ కూడలి వరకు స్వాతంత్ర దినోత్సవ మహోత్సవ ర్యాలీని బుధవారం కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 13 వరకు జరగనున్న స్వతంత్ర మహోత్సవాలలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యక్రమాలను రూపొందించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అదే విధంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తల్లిపాల విశిష్టతను తెలుసుకోవాలని,చిన్నారుల ఆరోగ్యం కోసం తల్లిపాలు ఎంత ముఖ్యమో అన్న అవగాహన పెంచుకొని ప్రజలందరిలో చైతన్యం కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ పెంచలయ్య,మలోల,కన్నమ నాయుడు, వెంకటయ్య,ప్రజా ప్రతినిధులు,నగరపాలక సంస్థ




అదనపు కమిషనర్ శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య.మేనేజర్ ఇనాయతుల్లా,టి పి ఆర్ ఓ ప్రసాద్,ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక బస్సుయాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు

## ప్రాణబయమంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదం
## తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

**నెల్లూరు,ఆగస్టు7 ప్రభాతవార్త-విద్య :** అధికారంలో ఉన్న సమయంలో రాక్షస పాలన అందించి రాష్ట్రాభివృద్ధికి విగాతం కల్పించిన మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి నేడు సామాజిక బస్సుయాత్ర చేసే అర్హత లేదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అధికారం కోల్పోయిన కేవలం రెండు నెలలకే జగన్ భయంతో పా ్యంటు తడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వెకాపా హయాంలో జరిగిన నేరాల్లో 65శాతం అత్యాచారాలే ఉన్నాయని, వాటిలో దళితులదే అగ్రబాగమన్నారు. దళితులను పొట్టన పెట్టుకున్న జగన్‌నేడు దయ్యాలు వేదాలు వల్లించినట్లు మంచి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి చంపేశారని, ఓ దలితుడిని చంపి ఇండికి డోర్‌డెలివరీ చేసిన పార్టీ వైకాపా అని దుయ్యబట్టారు. పులివెందుల్లో దళితులపై అనా ్యయం చేసిన వారికి అరెసుటచేసే పరిస్దిల్లో కూడా అప్పటి ముఖ్యమంత్రి లేరన్నారు. అనేక మార్లు డిల్లీ వెల్లిన జనగ్ ఒక్కనాడు కూడా రాష్ట్ర ప్రయోజనాలను మాట్లాడలేదని , అలాంటి వాడికి నేడు పేద ప్రజలు గుర్తుకు రావటం విచిత్రంగా



ఉందన్నారు. తమ కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకే ప్రణబయమంటూ జగన్ నాటకాలు ప్రారంబించారని తెలిపారు. బయట తిరగటం కంటే జగన్ జైల్లో ఉండటమే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, బాలాజీ, ప్రశాంత్ ,మెయిదీన్, జారీక్ హనుమంతరావు, గురు, సుధాకర్ రాజు,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి ప్రశంసలు అందుకో...కక్ష సాధింపుకు దిగితే సహించేది లేదు !

**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అందరి ప్రశంసలు అందుకోవాలని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానన్నారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలి శాసనసభ్యుడుగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గెలుపొందడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రత్యేకతను చాటిచెప్పాలన్నారు. అంతేతప్ప కక్ష సాధింపులకు దిగితే ఎంతటి వారినైనా ఎదుర్కొనేందుకు సిద్దమని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు 125 ఎకరాలు ప్రభుత్వానికి చెందిన స్థలాలు ఆక్రమించారని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అదే వాస్తవమైతే సర్వే నెంబర్లతో సహా కావలి ఆర్డీవో ద్వారా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూములను అమ్మిన రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారు బాగున్నారన్నారు. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొనుగోలు చేసిన వారు నష్టపోతారన్నారు. ఎంతో మంది కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని ప్లాట్లు కొనుగోలు చేశారన్నారు. అలాంటి వారి కడుపు కొట్టడం మంచి పద్దతి కాదని తెలిపారు. నిజంగానే 125 ఎకరాలలో చెరువులు, ప్రభుత్వ గుంటలు, కాలువలు, ప్రభుత్వ స్థలాలు వుంటే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు తాను సహకరిస్తానన్నారు. ఈ విషయం గత కొన్ని రోజుల క్రితం కూడా చెప్పడం జరిగిందన్నారు. వీటిని స్వాధీనం చేసుకునేందుకు ఎమ్మెల్యే కావ్య తన ఇంటికి వస్తానన్నారన్నారు. ఆయన వస్తే ప్రభుత్వ స్థలాలు స్వాధీనం చేసుకునేందుకు నేను కూడా వెళ్తానన్నారు. ప్రభుత్వ స్థలాలు, గుంటలు, కాలువలు, చెరువులు ఆక్రమణలకు గురవుతుంటే ఆనాడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ బాగోతం ప్రజల ముందుకు ఎందుకు తీసుకురాలేదన్నారు. గతంలో అక్రమ లేఅవుట్లు వేస్తుంటే తన పాలనలో నుడా లేఅవుట్లను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నీ దగ్గర వున్న టిడిపి నాయకుడు నాయుడు రాంప్రసాద్ కావలి చెరువులో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి వున్నారని ముందు వాటిని తొలగించాలన్నారు. అలాగే గతంలో బాలకృష్ణారెడ్డినగర్ పక్కన ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి లేఅవుట్లు వేశారన్నారు. వాటి పరిస్థితి కూడా చెప్పాలన్నారు.

**ట్రంకురోడ్డు విస్తరణపై దృష్టి సారించండి...** వైసిపి ప్రభుత్వ పాలనలో తాను ఎమ్మెల్యేగా వున్న తరుణంలో ట్రంకురోడ్డు విస్తరణ చేయాలని నిష్ణాతులైన ఇంజనీర్లతో రూపకల్పన చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. రోడ్లు, డివైడర్లు, పుట్‌పాత్‌లు, డ్రైనేజిలు వుండేలా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వంలో ఫండ్ లేక నిధులు మంజూరు కాలేక ఆగిపోయిన మాట వాస్తవమేనన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ట్రంకురోడ్డు




విస్తరణపై దృష్టి పెట్టి కావలి పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. కావలి ట్రంకురోడ్డు విస్తరణలో భాగంగా ముసునూరు చివరి వరకు డ్రైనేజిని నిర్మించి వున్నామన్నారు. మద్దూరుపాడు వద్ద నిర్మించే డ్రైనేజిలు 20 అడుగుల మేర స్థలం వదిలేసి నిర్మిస్తున్నారని దీంతో రోడ్డు విస్తరణ తగ్గుతుందన్నారు. వదిలిన స్థలం కబ్జాకు గురయ్యే ప్రమాదం వుందన్నారు. రోడ్డు విస్తరణ కూడా తగ్గిపోతుందన్నారు. దానిని సరిచేసి ముసునూరులో చేసిన విధంగా డ్రైనేజిని నిర్మించాలని కోరారు.

**తుమ్మలపెంట రోడ్డును గెలిచిన మూడు రోజుల్లో చేస్తామన్నారు...** కావలి తుమ్మలపెంట రోడ్డును తాను ఎమ్మెల్యేగా గెలిచిన మూడు రోజుల్లోనే తన సొంత నిధులతో రోడ్డు వేయిస్తానని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చెప్పడం జరిగిందన్నారు. రెండు నెలలైనా ఆ రోడ్డుకు ఎటువంటి మోక్షం కలగలేదన్నారు. సొంత నిధులతో రోడ్డు వేయాలంటే ఎటువంటి అనుమతులు అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అలాగే మున్సిపాల్టీ, ప్రభుత్వ వైద్యశాల, ఎన్‌ఆర్‌జెసిలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్దతిన పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం బాధాకరమన్నారు. వారందరూ కూడా పేద వారేనన్నారు. గతంలో తాము ఎక్కడ కూడా ఇలాంటి ఉద్యోగులను తొలగించలేదన్నారు. అవసరమైతే మరి కొంతమందిని నియమించుకోవచ్చునన్నారు. అంతేతప్ప తొలగించి వారి పొట్ట కొట్టడం మంచిపద్దతి కాదన్నారు. ఒక వేళ తొలగిస్తే అధికారులపై కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్దమేనని హెచ్చరికలు చేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు దగదర్తి వద్ద విమానాశ్రయం నిర్మిస్తామని శంఖుస్థాపన చేశారన్నారు. మీ ప్రభుత్వ హయాంలో విమానాశ్రయాన్ని నిర్మించాలని ఆయన కోరారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు కాలేదని, ప్రజల్ని మోసం చేయడమేనని విమర్శించారు. కావలి మందాటి చెరువులో కొన్ని సంస్థల స్థలాలు కేటాయించడం జరిగిందని వాటిని తొలగించడం దారుణమన్నారు.అధికార పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ వైసిపి కార్యకర్త నటరాజ్‌కు జగన్మోహన్‌రెడ్డి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని ఆ చెక్కును అందజేస్తునని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, అల్లూరు మండల కన్వీనర్ బీద రమేష్, అల్లూరు మండల నేతలు సాయి, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి సీనియర్ నేత కుందుర్తి శ్రీనివాసులు, పరుసు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, మత్స్యకార నేత కొమరి రాజు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడాలి

## ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నెల్లూరు అర్బన్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** దేశం గర్వించేలా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను రెపరెపలాడించాలని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక విఆర్‌సి మైదానం నుంచి గాంధీ బొమ్మ కూడలి వరకు స్వాతంత్ర దినోత్సవ మహోత్సవ ర్యాలీని బుధవారం ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేది వరకు జరగనున్న హర్‌ఘర్ తిరంగా మహోత్సవాల్లో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తల్లిపాల విశిష్టతను తెలుసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యం కోసం తల్లిపాలు ఎంత ముఖ్యమో అని ప్రజలందరిలో చైతన్యం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, జడ్పి సిఇఓ కన్నమ నాయుడు, ఆర్డీవో మలోల, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, టిపిఆర్ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా



తదితరులు పాల్గొన్నారు.

# జామాయిల్ ఆక్రమణలో జాప్యం..చేతులెత్తేసిన రెవెన్యూ శాఖ

**ఉదయగిరి,ఆగష్టు 7,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం కొండయపాలెం పంచాయతీలోని సర్వే నెంబర్ 1284లో ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ భూములలో ఉన్న జామాయిల్ తోటలను కొందరు ఆక్రమించుకొని తమ భూములుగా చెప్పుకొని మధ్యవర్తుల ద్వారా లక్షలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక గ్రామస్తుడైన దారపనేని నారాయణ ఆరోపించారు.కొన్ని వందల ఎకరాల భూములను హస్తగతం చేసుకొని కుటుంబ సభ్యుల పేరు మీద తన బందు గుణం మీద ఎకరాలకు ఎకరాలు భూములు నకిలీ రికార్డులు సృష్టించి ప్రభుత్వ భూములను అమ్మి కోట్లాది రూపాయలను దోచుకున్నారని సర్వ రాబాద్ గ్రామస్తులు ఆరోపించారు.కొన్ని నెలల నుండి ఈ తతంగం అంతా జరుగుతున్న రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టిన ఆక్రమణదారులు ఎలాంటి బెరుకు లేకుండా మరల భూములలో ఉన్న లక్షల రూపాయల విలువైన జామాలను మధ్యవర్తుల ద్వారా అమ్మకానికి పెట్టి లక్షలు గడిస్తున్నారని సంబంధిత శాఖ ఇప్పటివరకు వారు మీద కఠిన చర్యలు తీసుకోలేదని అన్నారు.బుధవారం మధ్యాహ్నం నుండి జామాయిల్ అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఉదయగిరి రెవెన్యూ శాఖకు సంబంధించిన విఆర్ఓ సర్వేర్లు సర్వే నెంబర్ 1284లో పర్యటించి తరలింపుకు సిద్దంగా ఉన్న లారీని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన భూమిలో ఉన్న జామాలను కొంతమంది అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో ఆత్మకూరు ఆర్డీవో ఆదేశాలతో ఉదయగిరి తాసిల్దార్ ఎం సుభద్ర సూచనలతో తాము సంఘటన స్థలానికి చేరుకున్నామని గ్రామస్తులు చెప్పినట్టుగానే అక్కడ అక్రమ జామాయిల్ నరికివేత జరుగుతుండడం ధ్రువీకరించడం జరిగిందని తెలిపారు.వెంటనే ఉన్నత అధికారులు సూచనల మేరకు పోలీసు శాఖకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.అక్రమంగా తమ బంధువుల పేరిట నకిలీ రికార్డులు సృష్టించుకున్న భూములు పక్కనే ఉన్న భూములలో ఉన్న జామాయిలను తమ జామాయిల్ పంటగా చెప్పుకొని వేరే జిల్లా వారికి గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్న సంబంధిత శాఖ నుండి కఠిన చర్యలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం నుండి జరుగుతున్న ఈ తతంగం



సాక్షుత్తు ఆర్డీవో రంగంలో దిగనంతవరకు కూడా ఎవరు ఎలాంటి చర్య తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆదేశాలను అనుసరించి అక్రమార్కుల నుండి ప్రభుత్వం సంపదను కాపాడుతారో లేదో వేచి చూడాలి.

## క్రికెట్ ఆడి క్రీడాకారుల్ని ఉత్సాహపర్చిన మాజీ ఎమ్మెల్యే



**బిట్రగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించిన మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన సొంత కళాశాలైన కడనూతలలోని ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. కళాశాలకు విచ్చేసిన ఆయన విద్యార్థులతో పలు విషయాల్ని చర్చించి వారి యోగక్షేమాలు, విద్యాబోధన వంటి వాటిపై ఆరాతీశారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడిచదువుకుని కళాశాలకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట నియోజకవర్గంలోని వైసిపి నేతలు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళూరి రమణయ్యనాయుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**దగదర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త** దగదర్తి మండల వైసిపి కన్వీనర్ తాళ్ళూరి ప్రసాద్‌నాయుడు నివాసానికి వెళ్లి వారి తండ్రి మాజీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాళ్లూరి రమణయ్యనాయుడుని బుధవారం కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ధరించుట భారతీయ సంస్కృతి



**కావలి రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త** చేనేత వస్త్రాలు ధరించుట మన భారతీయ సంస్కృతి సాంప్రదాయమని కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల నందు బుధవారం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అందరూ చేనేత వస్త్రాలు ధరించి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. స్వదేశీ వస్త్రాలైన చేనేత వస్త్రాలను ధరించడం వల్ల చేనేత కార్మికులకు ఉపాధి, ఆర్థిక సంవృద్ధి చేకూర్చిన వారమవుతామన్నారు. చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం వల్ల మహిళా సాధికారతకు ప్రోత్సాహకంగా వుంటుందన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మన చేనేత,మనకట్టు, మన సంస్కృతి, మన సాంప్రదాయమని నినాదాలు చేశారు.

## రుద్రకోటలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడియం పద్మనాభరెడ్డి, దేవళ్ళ రమణయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం కావలి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసాలకు వెళ్లారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రుద్రకోట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు దృఢత్వం



**ముత్తుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త** తల్లిపాలు బిడ్డకు దృఢత్వం లాంటివని అంగన్‌వాడి సూపర్‌వైజర్ అమ్మనెమ్మ అన్నారు. బుధవారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయితీలో తల్లిపాలు బిడ్డకు వరం లాంటివని అన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా పేర్కొన్నారు. అంగన్‌వాడీలో గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు తాగించాలని అన్నారు. తల్లిపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని బిడ్డ రోగాల భారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మోహబిన, ఏఎన్ఎం జ్యోత్న, ఎంఎల్‌హెచ్ శోభ, అంగన్‌వాడి కార్యకర్తలు సునీత, శాంతి, మేరీ, పెంచలమ్మ, విమల, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం, పెద్దపుత్తేడులలో తల్లిపాల వారోత్సవాలు



**దగదర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త** దగదర్తి మండలంలోని అనంతవరం, పెద్దపుత్తేడులలో చివరి రోజైన బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో సూపర్‌వైజర్స్ యం.సౌజన్య, జె.వాణిలు మాట్లాడారు. తల్లిపాల విశిష్టతపై తల్లులకు, గర్బవతులకు అవగాహన కల్పించారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమన్నారు. బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జె.రమాదేవి, డి.నిర్మల,పి.రమణమ్మ, ఎన్.స్వర్ణలత, ఎఎన్‌యంలు, ఆశలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## తల్లిపాలు వారోత్సవాలు



**మనుబోలు, ఆగస్టు 7, ప్రభాతవార్త** మండలంలోని వడ్లపూడి కాగితాలపూరు గ్రామాల్లో బుధవారం తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. వడ్లపూడి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ పల్లేటి రమాదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్‌కే మస్తానమ్మ సమక్షంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మస్తానమ్మ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని తెలిపారు. తల్లిపాలు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గొట్లపాలెం అంగన్‌వాడీ టీచర్ జానా వసుంధర, అక్కంపేట అంగన్‌వాడీ టీచర్ జి.వెంకటరమణమ్మ, డి.భారతి, హెడ్‌మాస్టర్ టి.రామకృష్ణ, టీచర్ కుడుముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాగితాలపూరు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ చెముడుగుంట విజయమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. లక్ష్మీనరసింహాపురం, కాగితాపూరుకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు చెముడుగుంట గౌరి, చెముడుగుంట రమణమ్మ, ఎన్.రేవతి, ఏఎన్ఎం జయరావమ్మ, ఎంఎల్‌హెచ్‌ఈ సుప్రజ, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీ



**మనుబోలు, ఆగస్టు 7, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో బుధవారం సాయంత్రం ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ గుండాల వజ్రమ్మ ఆధ్వర్యంలో అధికారులు, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ బొమ్మ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈవోపీఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సోని, చెంచు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు సంజీవిని లాంటివి



**జలదంకి, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు గంటలోపల తల్లి ముర్రుపాలు పట్టిస్తే శిశువుకు సంజీవినిల పనిచే స్తాయని ఐసిడిఎస్ జలదంకి సూపర్‌వైజర్ హైమావతి అన్నారు. మండలకేంద్రమైన జలదంకి ఎస్‌టి అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు తల్లులు,బాలింతలు,గర్భవతులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండ బిడ్డలకు ఆరు నెలల వరకు పాలుఇస్తే బేబి ఎంతో దృఢత్వం కలిగి వుండమే కాకుండా ఆరోగ్యకరంగ ఎదుగుతారని తెలిపారు. ఆరు నెలల అనంతరమే అనుబంద పోషకాహారంఇవ్వాలన్నారు. తల్లి పాల గూర్చి ఎంత చెప్పిన తక్కువేనన్న విషయాన్ని అందరు గుర్తించాలన్నారు. దీనిపై మహిళల్లో అవగాహన కల్పించేందుకుతల్లి పాల వారోత్సవాల పేరిట ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వార గ్రామాల్లో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. బిడ్డకు పాలివ్వడంతో తల్లి,బిడ్డకు కలిగే ప్రయోజనాలను సోదాహరణంగ తెలియజెప్పారు. బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష అన్నసత్యాన్ని మరువవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌టి సెంటర్ కార్యకర్త సుగుణ, కార్యకర్తలు మేడికొండ విజయ,సౌజన్య,సరిత,ప్రమీలఎం శాంతలు ,పలువురు తల్లులు,బాలిం తలు,ప్రాదమిక పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

**చింతలపాళెంలో...** తలిపాల వారోత్సవాలలో భాగంగ మండలంలోని గట్టుపల్లి చింతలపాళెం మైన్,ఎస్‌సి అంగన్‌వాడి కేంద్రాలలో కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్బంగ తల్లిపాల విశిష్టితను గూర్చి వివరించారు. శిశువు పుట్టిన అరగంటలోపల ముర్రుపాలు తప్పక పట్టించాలన్నారుఅంతేకాకుండ మొదటి ఆరు నెలలవరకు చనుబాలే ఆహారంగ ఇవ్వాల్సి వుంటుందని వివరించారు. ఎంత ఎక్కువగ చనుబాలు ఇస్తే అంత ఎక్కువగ పాలఉత్పత్తి అవుతాయని తెలిపారు. అనంతరం గర్బవతులకు శ్రీమంతాలు జరిపారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు కామేశ్వరి, భానుమతితల్లులు,గర్బవతులు,పిల్లలు పాల్గొన్నారు.

**అన్నవరం ఎస్‌సి అంగన్‌వాడి కేంద్రంలో...** వారోత్సవాల చివరిరోజు జలదంకి మండలం అన్నవరం ఎస్‌సి అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాలవారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. గర్బవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలోకార్యకర్త వి రాజేశ్వరి,ఎంపియుపి పాఠశాల ప్రధానోపాద్యాయులు మాధవి,టీచర్లు భార్గవి,సుప్రియ,ఆశావర్కర్ మాలకొండమ్మ,భువనేశ్వరి తల్లులు,గర్బవతులు పిల్లలు పాల్గొన్నారు.

## తిమ్మసముద్రంలో మరోమారు స్టార్టర్‌వైర్లు చోరీలు



**జలదంకి, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:** స్టార్టర్‌వైర్ల దొంగతనాలు రైతులను లబోదిబోమనిపిస్తున్నాయి. పదిరోజులలోనే రెండు మార్లు పొలాలలోనిమోటార్లకు అమర్చిన వైర్లు దొంగలు ఎత్తుకు పోయారు. దీంతో కర్షకులకు ఏమిచేయాలో పాలుపోక ఉసూరుమంటున్నారు. ఈచోరీలు జలదంకిమండలం తిమ్మసముద్రంలో కలకలం రేపుతున్నాయి. గ్రామ ఉత్తరపు దిక్కున పొలాలలో అమర్చివున్న వ్యవసాయ విద్యుత్ మోటార్ల స్టార్టర్ వైర్లు మంగళవారం రాత్రి దాదాపు రెండొందల వరకు ఎత్తుకు పోయారు. వీటిని ఎలా కట్టడి చేయాలో తెలియక రైతాంగం బావురుమంటున్నారుఇటీవల ఆప్రాంతంలోనే వైర్లు చోరీకి గురైతె పాపం బాదిత రైతులు జలదంకి పోలీసులకు ఫిర్యాదుచేశారు. అనంతరం తిరిగి రైతులు తమమోటార్లకు వైర్లు ఏర్పాటుచేసుకొని వ్యవసాయ పనులు,పలు పైర్లకు నీరు పారించుకుంటున్నారు. అయితే అదిమరవకముందె తిరిగి చోరీలుజరగడం వారిని కృంగదీసినట్లైంది. ఉదయం పొలాలలోకి వెళ్ళి చోరీలు గుర్తించిన కర్షకులు లబోదిబోమన్నారు. చేసేదిలేక పోలీసుల దృష్టికితీసుకుపోయి వీటిని అరికట్లాలని వేడుకున్నామని వారు చెప్పారు. స్పందించి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకొని తమను ఆదు కోవాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు.

## సిసిఆర్‌సి కార్డులు త్వరితగతిన అందించండి



**వరికుంటపాడు, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:** కౌలు రైతులకు కౌలు రైతు ధృవీకరణ కార్డులు త్వరితగతిన అందించాలని ఇన్‌చార్జ్ తహసిల్‌దార్ చెంచయ్య అన్నారు. బుధవారం స్థానిక తహసిల్‌దార్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అదికారులు, విఆర్‌ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు మండలానికి సిసిఆర్‌సి కార్డులు 682 టార్గెట్ కాగ 355కార్డులను అందజేశారని మిగిలిన వాటినికూడ రెండు రోజులలో పూర్తిచేయాలని అన్నారు. అలాగే సుమోటో కాస్ట్‌లకు సంబందించి 2052 మందికి అందించాల్సి వుండగ 1727 క్యాస్ట్ సర్టిఫికేట్లను అప్రూవల్ చేసివున్నామని మిగిలిన వాటిని కూడా పరిశీలించి పూర్తి స్థాయిలో అందజేయాలని సూసించారు. ఈకార్యక్రమంలో ఎఒ రవికుమార్,విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డలకు ఆరోగ్యం



**వరికుంటపాడు, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:** చంటి పిల్లలకు తల్లిపాలే అమృతమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. బుధవారం మండలంలోనిపెద్దిరెడ్డిపల్లి సెక్టార్‌లో 29సెంటర్‌లకు సంబందించి తల్లిపాల వారోత్స వాలను పెద్దిరెడ్డిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిదిగ పాల్గొన్న గ్రామ సర్పంచ్ అరవ మహేష్ మాట్లాడుతు తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు రోగనిరోదకశక్తికూడ పెంపొందు తుందన్నారు. ప్రతి మహిళ తల్లిపాలపై అవగాహన కలిగి వుండాలని ఆయన అన్నారు. ఈసందర్బంగ అంగన్‌వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన వివిద స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాద్యాయులు సుబ్రహ్మణ్యం,రవీంద్ర,ఎఎన్ఎమ్ ఉష. అంగన్‌వాడి కార్యకర్త వర్దనమ్మ తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.

## రుణ అక్ష్యాలు సాధించండి



**వరికుంటపాడు, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:** ఉన్నతి,శ్రీనిధి బ్యాంక్ లింకేజ్ రుణాలకు సంబందించి రుణ వసూళ్ళ లక్ష్యాలను వందశాంతం పూర్తిచేయాలని ఎపిఎం వైనారూత్ అన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సిసిలు,విఒఎలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్బంగఆమె మాట్లాడుతు స్త్రీనిధికి సంబందించి రుణ వసూళ్ళు ఆగిపోయి వున్నాయని వెంటనే లబ్దిదారులనుండి వసూళ్ళు పూర్తి చేయాలన్నారు. అలాగే వివిద అంశాలపై ఆమె సమీక్షించారు. ఈకార్యక్రమంలో సిసిలు,విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం



**కోవూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కోవూరులోని సబ్ ట్రెజరీ కార్యాల యాన్ని వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ గంగాద్రి ఆకస్మిక పరిశీలన చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో రికార్డులు పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో 1.8 కోట్ల వ్యయంతో నూతన ఉప ఖజానా కార్యాలయానికి ఇటీవల శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, త్వరలోనే ఈ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నెల్లూరులో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ పనులకు 14 కోట్ల మేర నిధులు మంజూరు కావడం జరిగిందని, పనులు కూడా కొన సాగు తున్నాయన్నారు. బుధవారం కార్యాలయానికి వచ్చిన ఆయనను సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ ప్రత్యే కంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు



**కోవూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** జిల్లాలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన కోవూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డు, రిజిస్టర్లను నిశితంగా పరిశీలన చేపట్టారు. మదనపల్లిలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఇటీవల అగ్నికి ఆహుతైన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా రూ.2లక్షల భీమా చెక్కు



**రాపూరు, ఆగష్టు 7 ప్రభాతవార్త** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రాపూరు బ్రాంచి ద్వారా ఇటీవల మృతి చెందిన బ్యాంకు ఖాతాదారుడు ఇట్టా పెంచలయ్య కుటుంబానికి రూ.2 లక్షల భీమా చెక్కును బుధవారం బ్యాంకు మేనేజర్ కె.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీదేవిలు అందజేశారు. రాపూరు మండలం రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇట్లా పెంచలనర్సయ్యఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రాపూరు శాఖలో తనకు వున్న అకౌంట్ ద్వారా ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమాయోజన పధకాన్ని రూ.436 చెల్లించి తీసుకున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేది అతను ఆకస్మికంగా గుండెపోటుతోమృతి చెందాడు. దీంతో భీమా సోమ్మును ఆయన వారసురాలైన ఆయన బార్య భాగ్యమ్మకు రూ.2 లక్షల చెక్కును బ్యాంక మేనేజర్ కె. శ్రీనివాసులు,అసిస్టెంట్ మేనేజర్ శ్రీదేవిలు అందజేశారు.

## వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు ఎంతో అవసరం



**బోజ్జనపల్లి(రాపూరు), ఆగష్టు 7 ప్రభాతవార్త** వాతావరణంలోని కాలు ష్యాన్ని నివారించేందుకు మొక్కలు ఎంతో అవసరమని బోజ్జనపల్లి గ్రామ సర్పంచ్ ఏటూరు నాగభూషణ రెడ్డి తెలిపారు. బుదవారం గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకార్యక్ర మంలో బాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న సర్పంచ్ నాగభూషణ రెడ్డిప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించడం ద్వారా వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యావ రణాన్ని పరిరక్షించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులుకె.హాజరత్తయ్య, సహోపాధ్యాయులు యం. వరప్రసాద్ గుప్తా తదితరులున్నారు.

## గుండెపోటుతో వైసిపి యువ నేత కె.లిలా మోహన్ రెడ్డి మృతి



**రాపూరు, ఆగష్టు 7 ప్రభాతవార్త** రాపూరు మండలానికి చెందిన సినియర్ వైసిపి యువనేత కొప్పల లీలామోహన్ రెడ్డి(41),గుండెపోటుతోఅకస్మికంగా మృతి చెందాడు. ఈయన మండలంలో పాపకన్ను సోదరుల అనుచరుడిగా కోన సాగుతున్నారు. ప్రస్తుతం నెల్లూరు క్లబ్‌కు జరుగుతున్న ఎన్నికలలో పోన్నవోలు సుధాకర్ రెడ్డి ప్యానల్‌లో సభ్యునిగా పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో నెల్లూరు క్లబ్‌లో వుండగా గుండెపోటు రావడంతో ఆయనను బోల్లినేని ఆసుపత్రికి తంలించగా అక్కడ చికిత్స పోందుతూ మృతి చెందాడు. ఆయన మృత దేహాన్ని ఆయన స్వగ్రామమైన రాపూరు మండలానికి తీసుకువచ్చారు. గురువారం ఆయన అంత్యక్రియలు జరుగుతాయాని కుటుంభసభ్యులు తెలిపారు. ఆయన మృత దేహాన్ని వైసిపి సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి, మండల వైసిపి కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, పలవురు వైసిపి నేతలు సందర్శించి నివాళుర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## బిడ్డకు తల్లి పాలే తోలి ఆహారం



బోజ్జనపల్లి(రాపూరు), ఆగష్టు 7 ప్రభాతవార్త బిడ్డకు తల్లిపాలు తోలి ఆహారమని బోజ్జనపల్లి సచివాలయం ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో బాగంగా వెపినాపి సెక్టార్ పరిధిలోని బోజ్జనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్‌సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూబిడ్డ పుట్టిన నాటి నుండి 6 నెలల వరకు తప్పని సరిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లిపాల ద్వారా బిడ్డకు అనేకప్రయోజనాలు వున్నాయన్నారు. ప్రతి ఒక్క గర్భవతి,బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహరాన్ని ఆహారంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల,విజయ,అంకమ్మ,భాగ్యమ్మ, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు,బాలింతలు,అశాలు పాల్గోన్నారు.

## దొంగపట్టాలు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**మనుబోలు, ఆగష్టు 7, ప్రభాతవార్త** మండలంలోని కొమ్మలపూడి, అక్కంపేట గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసి దొంగ పట్టాలు సృష్టించుకుని భూ కుంభకోణాలు చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం ఈ రెండు గ్రామాల్లో భూ కుంభకోణాల గురించి మీడియాతో మాట్లాడారు. కొమ్మలపూడి గ్రామంలో ఆ గ్రామ వైకాపా నాయకుడు చందులూరి శ్రీనివాసులుయాదవ్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. 1977లో 23/2 సర్వే నెంబరులో 11ఎకరాల 84 సెంట్లు ఆ గ్రామ ఎస్సీలకు హైవే పక్కన పట్టాలు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య తెలిపారు. 2011వరకు ఆ భూములు దళితులు సాగు చేయకపోవడంతో పీఓబీలో పెట్టారని తెలిపారు. ఆ భూములు 2015 నుండి దళితులకు మళ్లీ పట్టాలు ఇచ్చారని, 2021వరకు ఆ దళితులే పట్టా దారులుగా ఉన్నారని రామకృష్ణయ్య తెలిపారు. 2015 తరువాత చందలూరు శ్రీనివాసులు భార్య కల్పనకు ఆయన అన్న భార్య భారతికి ఎలా పట్టాలు వచ్చాయో తెలియడం లేదని సమాచార హక్కు ద్వారా ఈ నకిలీ భూ భాగోతం భయటపడిందని, ఇవి ఆన్‌లైన్‌లో ఎవరు మార్చారు, ఎలా మారింది, పాత్ర దారులు ఎవరు విచారణ జరిపించాలని వీరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు రామకృష్ణయ్య తెలిపారు. అలాగే అక్కంపేటలో నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి సీలింగ్‌లో వదిలిన భూమికి ఐదు మందికి పట్టాలు ఇప్పించి గోల్‌మాల్ చేసి జగనన్న కాలనీ పెట్టి ఎకరా రూ.25లక్షలు భూ కుంభకోణంకు పాల్పడ్డాడని ఆరోపించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన దొంగ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వం నుంచి సొమ్ము స్వాహా చేసిన విషయాన్ని విచారణ చేయాలని కోరారు. అలాగే మాజీ కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు మాట్లాడుతూ అక్కంపేటలో కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన భూ కుంభకోణంపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. ఆయన పెద్ద నీతిపరుడులాగా మాట్లాడారని, ఆయన చరిత్ర భయటకు తీస్తామని హెచ్చరించారు. కొమ్మలపూడికి తెలుగుదేశం నాయకులు మన్నెమాల ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ చెరుకుమూడి రెవెన్యూ పరిధిలోని కొమ్మలపూడిలో సర్వే నెంబరు 23/2 లో 11 ఎకరాల 24 సెంట్లు అప్పట్లో దళితులు వెందోటి బుడ్డయ్య, చంద్రయ్య, చెంచయ్య, రమణయ్యలకు ప్రభుత్వం ఇచ్చిందని, 2015-2023 మధ్యలో చందులూరు శ్రీనివాసులు ఆయన భార్య కల్పన పేరుతో 1 బి, అడంగల్ సృష్టించుకున్నాడని తెలిపారు. ఎమ్మార్వో డిజిటల్ కీని నకిలీ పత్రాలు సృష్టించి ట్యాంపరింగ్‌కు పాల్పడ్డాడని విచారణ చేస్తే ఈ దొంగ పాస్ పుస్తకాలు నకిలీ అడంగళ్ళు పట్టుపడతాయని, ఇదంతా సమాచారం హక్కు చట్టం ద్వారా తెలుసుకున్నామని ఆదినారాయణరెడ్డి తెలిపారు. అలాగే 672 సర్వే నెంబరులో 2 ఎకరాల 14 సెంట్లు ఎలా వారి పేర్లు ఎక్కించుకున్నారన్న విషయం తెలిసిందని, ఆయన చేసిన భూ కుంభకోణాలు వెలుగులోకి వస్తాయని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తాము రిపోర్టు ఇస్తే ఎస్సై అజయ్‌కుమార్ రిపోర్టు బాగాలేదని పక్కన పడేశాడని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా తమకు న్యాయం జరగడం లేదని కొమ్మలపూడి మాజీ ఎంపీటీసీ కందల పెంచలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ఫిబ్రవరి నెలలో తాను వైకాపా వీడి తెలుగుదేశంలోకి వస్తే నాపై దళితుడిని పంపించి ఏడు దొంగ కేసులు ఇదే ఎస్సై గోవర్ధన్‌రెడ్డి మాటలు విని నమోదు చేశాడని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేరెడ్డి కోదండరామిరెడ్డి, వి.వెంకట రమణారెడ్డి, ఉడతా విజయ్, భక్తవత్సలరెడ్డి, చెన్నూరు సుధీర్‌రెడ్డి, సర్వేపల్లి శివకుమార్, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, సానె వెంకటరమణయ్య, చల్లగిరి ప్రసాద్, హరిబాబు, ప్రసాద్ గౌడ్, మామిడి ప్రసాద్, ఉడతా హరిబాబు యాదవ్, చేవూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్దంగా చదవాలి



**కోవూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త** : విద్యార్థి జీవితంలో ఇంటర్ అనేది కీలకమని, ఈ దశలోనే చెడు వ్యసనాల జోలికి పోకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలు, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇంటర్ విద్యార్థులకు కూడా ఇటువంటి సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. మధుబాబు, పెంచలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు.

## " తల్లిపాలతో " బిడ్డకు ఆరోగ్యం



చేజర్ల ఆగష్టు 7ప్రభాతవార్త బలమైన పోషక విలువలు కలిగిన తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నాగులు వెలటూరు,1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతు తల్లిపాలు కాకుండా డబ్బాపాలు బిడ్డకు పట్టించడం వల్ల పలు రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.బిడ్డకు 2 సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణిలు ,తల్లులుకు తల్లిపాల వారోత్సవాలపైన అవగాహన కల్పించారు. వైద్యాధికారుల సూచనల మేరకు గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గీరవాణి, ప్రసన్న,అంకమ్మ, లీలమ్మ,ఎఎన్ఎం సుజన, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వవ్వేరులో తల్లిపాల వారోత్సవ ర్యాలీ



**బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త** తల్లిపాలు అమృతం వంటివని,ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.శకుంతల సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం లోని వవ్వేరు,కాశీపాళెం అంగన్‌వాడీ సెంటర్లలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ పరిశీలించారు.ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు చేశారు.ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అన్నారు.ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి వుంటుందని, తల్లిపాలు త్రాగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు. అలాగే తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.ప్రతి తల్లి పౌష్టికాహారం పూర్తి స్థాయిలో తీసుకొని బిడ్డలకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో ఎంఎస్‌కె ఆమని, శారద, ఎంఎల్‌హెచ్‌పి రోషణి, హెల్త్‌సూపర్‌వైజర్ కె.పద్మ, ఎఎన్ఎంలు విజయలక్ష్మీ, ఆగ్నేశమ్మ, భాను,అరుణ, ఎడబ్ల్యూ,డబ్ల్యూ బి రాజేశ్వరీ, పద్మ, స్వర్ణ,సలోమి ,పి .రాజేశ్వరీ, వనజ,వరలక్ష్మీ, ఆశాలు గర్భవతులు,బాలింతలు,కిశోరబాలికలు, పాల్గొన్నారు.వవ్వేరు అంగన్‌వాడీ సెంటర్ పరిదిలో ర్యాలీ నిర్వహించారు.

## విద్యార్దులకు వైద్యపరీక్షలు




చేజర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త చేజర్ల మండలం ఆదూరుపల్లిలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్దులకు బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రపరిధిలోని వైద్యాధికారి నీవన్ ఆద్వర్యంలో విద్యార్దులకు హిమగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతు విద్యార్దులు గురుకుల పాఠశాలలో బోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు.అలాగే విద్యార్దులకు రక్తం తక్కువ గాఉన్న వారికి ఐరన్ మాత్రలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిఫల్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



**వింజమూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త** : సృష్టిలోబిడ్డకు అమ్మపాలు అమృతంతో సమానమని ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ ఎస్.సుజాత పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని యర్రబల్లిపాళెం, కొతూరు, చిట్టేటిమిట్ట, మోటచింతల ఎ ాళెం,నడిమూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమెమా ట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి-బిడ్డలిద్దరూ క్షేమంగా ఉంటారని, బ్రెస్ట్ క్యాన్సర్ నుండి కాపా డబడతారన్నారు, సుమారు 2సంవత్సరాల వరకు బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కుసుమ, సుధ, పద్మావతి, పెంచలమ్మ, ఎంఎల్‌హెచ్‌పి సునీత, ఎఎన్ఎం షాకీరా, ఆశావాలంటీర్ విజయమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం



వింజమూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త : తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్‌షకీలా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఊటుకూరు, చాకలికొండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ రొడ్డా వెంగమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ బిడ్డకు పోషకాహార లోపం నుండి బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఉపయోగపడాయన్నారు. బిడ్డకు సంపూర్ణంగా తల్లిపాలు అందిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. చాకలికొండ పంచాయతీలో సర్పంచ్ సుబ్బలక్ష్మికుమారి అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు తాగిన బిడ్డ మెదడు చురుకుతనంగా ఉంటుందని, ఎముకలు పటిష్టంగా ఉంటాయన్నారు. కావున ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలు అందించాలన్నారు. చాకలికొండ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు రొడ్డా విజయలక్ష్మి, రాపూరు రాధ, పల్లా సుజాత, మాదినేని సుబ్బరత్నమ్మ, శ్రీదేవి, సుహాసిని, ధనమ్మ, కేశవరత్నమ్మ, మద్దూరు చెన్నమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ సదానందం,ఆశవర్కర్లు లక్ష్మీదేవి, రాధ, హాజరత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో శిశువుకు పోషకాలు



వింజమూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త : బిడ్డకు జన్మనిచ్చిన తల్లి గంటలోపే బిడ్డకు అందించే ముర్రుపాలు అత్యధిక పోషకాలని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు అమృతమని, శిశువు పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు తాగిన బిడ్డ వివిధరకాల వ్యాధుల నుండి రక్షింపబడతారన్నారు. ముర్రుపాలలో ఖనిజాలు, మాంసపుకృత్తులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయన్నారు. బిడ్డకు అలర్జీ రాకుండా నివారిస్తాయన్నారు. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో తల్లి పరిశుభ్రంగా పాలు పట్టాలన్నారు. శిశువుకు దృష్టి లోపం రాకుండా దోహదపడతాయన్నారు. తల్లి-బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందన్నారు. ఆధునిక కాలంలో బిడ్డలు తల్లిపాలకు కరువవుతున్నారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తల్లిపాల సంస్కృతి ఒక బాధ్యతగా పాటించాలన్నారు. అనేక చోట్ల అమ్మపాల బ్యాంకులు బ్లడ్‌బ్యాంకువలే వెలువడుతున్నాయన్నారు. అపోహలు వీడి బిడ్డకు పాలు పట్టించాలన్నారు. వెల్‌బేబీ షో నిర్వహించి ఆరోగ్యవంతమైన చిన్నారులకు బహుమతులను అందజేశారు. పాతూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ నిర్మల, ప్రీతి, సిబ్బంది హెప్సిబ, విజయ్, సుజిత్, మల్లిఖార్జున, ప్రమీల, దీన, కీర్తన , జయరాజు, శాంతి , తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరి వెంకట సుబ్బమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 36వ వార్డుకు చెందిన ఏటూరి రామిరెడ్డి సతీమణి వెంకట సుబ్బమ్మ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లారు. మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేత అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మారంరెడ్డిపల్లిలో ఈనాం భూములపై గ్రామసభ



**సీతారామపురం ఆగష్టు 7 ప్రభాతవార్త :** సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లి గ్రామంలో ఈనాం భూములపై నెలకొన్న వివాదంపై తహసిల్దారు కృష్ణారెడ్డి గ్రామ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 190/2 లో 6 ఏకరాల 32 సెంట్లు ఈనాం భూమి ఉందని ఆగ్రామానికి చెందిన మాదిగ, చాకలి మాన్యంపై వివాదం నెలకొన్నదని అన్నారు. రెవిన్యూ రికార్డులప్రకారం చాకలి వారి పేరు మీదనే మాన్యం భూమి రికార్డులు ఉన్నాయని అన్నారు. మాన్యం భూమి తమదేనని ఆరోపించిన మాదిగలు ఎటువంటి పత్రాలు సమర్పించలేదని పరస్పరం పెద్దల మాటలతో చాకలి మాన్యాన్ని మార్పు చేసుకున్నామని వారు చెప్పడం జరిగిందని తెలిపారు. విరువురి వద్ద రాతపూర్వకంగా వివరాలు తీసుకొని పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ ,ఆర్‌డిఒకి అందజేయడం జరుగుతుందని అన్నారుఈ.ఆకార్యక్రమంలో సర్పంచ్ గాజులపల్లి భారతి చంద్రారెడ్డి, విఆర్ఓ శ్రావణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేటలో కానిస్టేబుల్ మృతి



**ఇందుకూరుపేట, ఆగష్టు 7, ప్రభాతవార్త** ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న 2009 బ్యాచ్‌కి చెందిన వై.కృష్ణ బుధవారం మృతి చెందాడు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరగడంతో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ జిల్లా పోలీసు సంఘం కోవూరు సీఐ శ్రీనివాస్, ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, సూరిబాబు, కానిస్టేబుల్ సాయి, ప్రశాంత్ సానుభూతి తెలిపారు.

## దువ్వూరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల



**నెల్లూరు రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త** నియోజ కవర్గంలోని 1వ డివిజన్ నాల్గవ మైలు సెంటర్ అశోక్ నగర్ చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు మధుసూధన్ రెడ్డి ఇటీవల కాలం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి దువ్వూరు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూధన్ రెడ్డి కుమారుడు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి పరామర్శించి ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల అండగా ఉంటానని సుజిత్ కుమార్ రెడ్డికి ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. వారితో పాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, స్థానిక వైసిపి నాయకులు యనమల హరియాదవ్, వైసిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, పి. కోటేశ్వర రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకుర్తి రవికుమార్, ఎన్. శ్రీధర్, ఎండి ఇక్బాల్, సిహెచ్ సూరిబాబు, శశి, మార్కెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోసు రాఘవరెడ్డి లాంటి నాయకులు అరుదుగా ఉంటారు

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త** గోసు రాఘవరెడ్డి లాంటి నాయకులు అరుదుగా ఉంటారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు పంచాయితీ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన రాఘవరెడ్డి 17వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ గోసు రాఘవరెడ్డి మనసబుగా పనిచేశారని 1982 నుండి 94 వరకు పొదలకూరు మేజర్ పంచాయితీ సర్పంచిగా పనిచేశారని 2001లో మొదటిసారి పొదలకూరు బీట్ టు ఎంపిటిసిగా గెలిచారని రాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని అలాగే ఆయన సతీమణి గోసు శ్యామలమ్మ పొదలకూరు సర్పంచిగా పనిచేశారన్నారు. పొదలకూరులో మార్కెట్ నిర్మించడం గోసు రాఘవరెడ్డి ముద్ర అన్నారు. నిమ్మ మార్కెట్‌లో తాము 24 కోట్లు కట్టించామని నిమ్మ వ్యాపారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారని అన్నారు. రాఘవరెడ్డి కట్టించిన మార్కెట్‌లోకి మొదటి నుంచి వ్యాపారం చేసిన వారు రావాలన్నారు. శ్యామలమ్మ తాము ఓడిన గెలిచిన తమ వెంటే ఉన్నారన్నారు. జనం కోసం పోరాడి తాము ఎన్నో విజయాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు లింగంపల్లిలోని ఆంజనేయ స్వామి గుడిని సోమిరెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు తలచూరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు, నాయకులు బోగోలు భాస్కర్ రెడ్డి, ఎస్‌కె జమీర్ పార్ధరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట తహసిల్దార్‌గా శ్రీరామకృష్ణ



**అనుమసముద్రంపేట,ఆగస్ట్7,ప్రభాతవార్త** : ఏఎస్‌పేట మండల నూతన తహసిల్దార్‌గా డి.శ్రీరామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కె.రవికుమార్ ఎన్నికలు పూర్తయి సొంత జిల్లాకు వెళ్ళడంతో పల్నాడుజిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించి సొత జిల్లాకు వచ్చిన శ్రీరామకృష్ణను కలెక్టర్ ఏఎస్‌పేట తహసిల్దార్‌గా నియమించారు. ఆమేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసిల్దార్‌ను డిటి వెంకటేశ్వర్లు , రీసర్వే డిటి సతీష్, ఆర్ఐ రవితేజలు శాలువాలు, పూలమాలతో సత్కరించి అభినందన స్వాగతం పలికారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో మండల స్థితిగతులపై చర్చిం చారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూపరంగా ఎలాంటి సమస యలున్నా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



**అనంతసాగరం,ఆగస్ట్7,ప్రభాతవార్త** : మండల కేంద్రమైన అనంతసాగరంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వీరవసంతరావును బుధవారం టిడిపి మండల నాయకులు కేతా శ్రీనివాసులురెడ్డి, చల్లా శివారెడ్డి, శాఖమూరి సుబ్బారావు,బట్రెడ్డి జగన్మోహన్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, నీలం అంజయ్యలు కలిసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## చుంచులూరులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మర్రిపాడు,ఆగస్ట్7,ప్రభాతవార్త : మండలంలోని చుంచులూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా గ్రా మంలోని గర్భిణీలు, బాలిం తలకు తల్లిపాల ఆవశ్యకతను , ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్‌నాగిరెడ్డి, చుంచులూరు మెయిన్ ప్రధానో పాధ్యాయులు సునీత, ఎఎన్ఎం వేళాంగిణి, స్టాఫ్‌నర్స్‌సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, తిరుపా లమ్మ, శ్రీకళ,నాగమణి,ఆశాకార్యకర్తలు ఉమారాణి, తిరుపతమ్మ, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త** ఇటీవల కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ప్రమాదంలో గాయపడిన ఆర్ఎస్ఆర్ విద్యార్థి అక్షిత సాయిని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. గాయపడి వైద్యశాలలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అక్షిత సాయి నివాసానికి ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు కరస్పాండెంట్, వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో వెళ్లి పరామర్శించారు. అన్ని విధాల అండగా వుంటామని హామీ ఇచ్చారు. ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు



**డాక్యుమెంటు పోయినది**

తుమ్మలపెంట బిట్ గ్రామ సర్వే నెంబరు 1702 లో య.90.0 సెంట్ల భూమికి సంబంధించిన రిజిష్టర్డు విక్రయ పత్రము తేది15.03.1999 గల దాక్యుమెంటు నెంబరు 394/ 1999 గల ఒరిజినల్ విక్రయ పత్రము గుడ్లూరు మండలం తెట్టు సుల్తాన్ బీబీ దర్గా దగ్గర పోయినది. సదరు దాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. పి.మధుసూదన్ రావు, సెల్: 7659986751

**కోవూరు,ఆగష్టు 7 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని 61 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 8వ తేది గురువారం పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే దీనికి సంబంధించి మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఈ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం ఈ ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మండలంలోని 61 పాఠశాలల్లో ప్రతి పాఠశాలలో ఆయా పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించి ఓటరు వివరాలను కూడా పాఠశాల నోటీస్ బోర్డులో ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలలోగా ఈ ఎన్నికలు పూర్తిచేసి నివేదికను విద్యాశాఖకు పంపాలని ఇది వరకే ఆదేశాలు కూడా వచ్చాయి.

## ప్రణాళికాబద్ధంగా ఈ-పంట నమోదు



**కోవూరు,ఆగష్టు 7 ప్రభాతవార్త** : వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. కోవూరు మండలం పాటూరు, గుమ్మలదిబ్బ, ఇనమడుగు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాలను బుధవారం నిశితంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-పంట నమోదు ఏసుకోవడం వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని సాగు చేసే రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులను పొందాలన్నారు. ఈ కార్డుల వలన ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా పంట నష్టం సంబధించినా దానికి సంబంధించి నష్టపరిహారం పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అందించే వివిధ పథకాలు కూడా వారు పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆమె ఈ-పంట నమోదు పరిశీలన చేస్తున్న వ్యవసాయ సహాయకులతో ఈ-పంట నమోదుపై ఏమైనా సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను కూడా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సోజీ, శేషగిరి, సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, శ్వేతలేఖ, మౌనిక, వంశీ, రైతులు ఉన్నారు.

## బారసాల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరుకు చెందిన తెలుగు దేశం పార్టీ కావలి పట్టణ మాజీ బిసి సెల్ నాయకుడు బొంతా శ్రీనివాస యాదవ్ మనవరాలు సుమాంజలి జగదీష్ దంపతుల కుమార్తె బారసాల వేడుకలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పాతవూరుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి ఎంపిడివో కార్యాలయంలో 8 నుండి శిక్షణా కార్యక్రమం



**కావలి రూరల్, ఆగష్టు 7 ప్రభాతవార్త :** కావలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 8,9,10 తేదీలలో మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శుల కు పారిశుద్యం, ఘన వ్యర్దాల నిర్వహణ గ్రామ పంచాయతీల పాత్రపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి ఎంపిడివో ఎస్.శ్రీధర్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన ట్రెనింగ్ సెంటర్‌ని పరిశీలించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరై గ్రామ పంచాయతీ అభివృద్దిలో పాలుపంచుకోవాలని కోరారు.

## 38వ వార్డులో పలువురిని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** కావలి పట్టణ 38వ వార్డులో పలు నివాసాలకు వెళ్లి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పలువురిని బుధవారం పరామర్శించారు. వైకుం ఠపురం వైసిపి బూత్ మెంబర్ మద్దులూరి కిరణ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదే వార్డులో వైసిపి నాయకుడు దేవిరెడ్డి శేషారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి పరామర్శించారు. ఇదే వార్డులో వైసిపి నేత,విశ్రాంత ఉద్యోగి భీమవరం వెంకయ్య కుమారుడు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పరుసు మాల్యాద్రి, మాజీ కౌన్సిలర్ ఏగూరు చినపుల్లయ్య, మాల్యాద్రి, ప్రభాకర్‌రెడ్డి, వైసిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలల్లో బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయి



**చెర్లోపాలెం (కోవూరు,) ఆగష్టు3 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగిస్తే చిన్నారుల్లో రోగ నిర్ధారణ శక్తి మరింత మెరుగవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల్ తెలిపారు. కోవూరు మండలంలోని చెర్లోపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆశాలకు, ఆరోగ్య సిబ్బందికి తల్లిపాల విశిష్టతను సమగ్రంగా వివరించారు. మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిపాలల్లో మెరుగైన పోషకాలు ఉన్నాయని, తప్పనిసరిగా ఆ పాలను పుట్టిన వెంటనే బిడ్డకు అందించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బలవర్ధకమైన ఆహారాలను తపప్పనిసరిగా గర్భవతులు, బాలింతలు తీసుకోవాలని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు

## ముర్రుపాలు బిడ్డలకు అమృతం వంటివి



**బుచ్చి ఆగస్టు 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని రేబాల పంచాయితీ పరిధిలోనిఅంగన్‌వాడీ స్కూల్ నందు తల్లిపాల వారోత్స వాలు కోలహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ ఉమా ఆద్వ ర్యంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ వ్యవహారించారు.అనంతరం సూపర్‌వైజర్ ఉమా మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,సిడిపిఒ జ్యోతి సూచనల మేరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు కోలహలంగా నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి తల్లి అంగన్‌వాడీ కార్యకర్తల సలహాలు ,సూచనలు తప్పకుండా తీసుకోవాలని ఆమె సూచించారు.ప్రతి తల్లి తమ బిడ్డకు ముర్రుపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు బిడ్డ అమృతం వంటివి అని అన్నారు. తద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. బిడ్డలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లులు కూడా ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. తల్లులు బిడ్డలకు పాలు ఇచ్చే సమయంలో శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు హెల్త్‌స్టాఫ్ ,మహిళా కార్యదర్శి ప్రవీణ,అంగన్‌వాడీ కార్యకర్తలు టి.అనీలమ్మ, ఎం.అనిత, సిహెచ్.భారతీ, ఎస్‌కె. హామీమ్, తల్లులు పాల్గొన్నారు

## తహశీల్దార్‌ని సన్మానించిన రేషన్ డీలర్లు



**బిట్రగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త** బోగోలు మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మలిశెట్టి సురేష్‌బాబును బుధవారం బోగోలు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు కలిసి సన్మానించారు. తహశీల్దార్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్ జులియాబాయిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. రేషన్ డీలర్ల సంఘం గౌరవాధ్యక్షుడు బడుగు వెంకయ్య,అధ్యక్షుడు జనపాలసురేష్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు చిటారిశీనయ్య,కోశాధికారి పార్థసారధిలు పాల్గొన్నారు.

## తహసిల్దారును కలిసిన టిడిపి మండలాధ్యక్షుడు



**చేజర్ల ఆగష్టు 7 ప్రభాతవార్త :** చేజర్ల మండలం నూతన తహసిల్దారు ఏవి రమణారావును తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్దానిక తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారును శాలువాతో సన్మానించి, అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో ఉన్నటువంటి రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ఇక్బాల్



**కందుకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త** కందుకూరు మండల తహశీల్దార్‌గా సయ్యద్ ఇక్బాల్ బుధవారం విధులలో చేరారు. ఎన్నికల విధుల కోసం వచ్చిన తహశీల్దార్లను ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. అయితే గడిచిన సంవత్సరం కాలంగా కందుకూరు మండలానికి రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కిడ్నాప్ కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా

**కోవూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త :** అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసిన కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. కాత్యాయని బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలోని కొందూరు వారి వీధిలో నివాసం ఉంటున్న టి. శ్రీనుకు చెందిన ఇంటిలో ఆగస్టు 8, 2023 తేదిన దొడ్ల వెంకటరమణమ్మ, ఆవుల రాజవేలులు అక్రమంగా ప్రవేశించి శ్రీను మూడేళ్ల కుమార్తెను అపహరించుకుపోయారు. ఈ మేరకు శ్రీను అదేరోజున కొడవలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి ఎస్సై సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వీరిరువురికి సెక్షన్ 363 కింద (కిడ్నాప్)మూడు సంవత్సరాలు జైలు శిక్ష, సెక్షన్ 379 కింద (దొంగతనం) రెండు సంవత్సరాలు జైలు శిక్ష, సెక్షన్ 448 కింద (ఇంటిలోకి అక్రమంగా) 1 సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ఈ శిక్షలన్నీ ఏకకాలంలోనే అనుభవించాలని తీర్పు చెప్పారు. వీటితో పాటు 12 వేల రూపాయలు జరిమానా విధించారు. ఒకవేళ జరిమానా కట్టనిచో మరో 3 మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ సీహెచ్ మాల్యాద్రి వాదించారు.

## సమిష్టి కృషితో విజయవంతంగా క్రియాశీలక సభ్యత్వనమోదు



**నెల్లూరు,ఆగస్టు7 ప్రభాతవార్త-విద్య :** సమిష్టి కృషితో తమ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయటం జరిగిందని జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు నూనెల్లిఖార్జున యాదవ్, గునుకుల కిషోర్‌లు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్దానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తమ అధినేత పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సభ్యత్వ నమోదును యజ్ఞంగా ముందుకు తీసుకువెల్లిన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు నగరం నుండి 2000 సభ్యత్వాలను తాము చేయగలిగామని, అలాగే నెల్లూరు రూరల్ నుండి నాగిశెట్టి మురళీ, సర్వేపల్లిలో బోనులోప్రసాద్, ఉదయగిరి నుండి కాశీలు 1000 సభ్యత్వాలు చేవారన్నారు. అలాగే వీర మహిణ భవాని తో సహా 9మంది 500కు పైచిలుకు సభ్యత్వ నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు యజ్ఞంలా దీనిని ముందుకు తీసుకువెల్లడంతో గతంలో 9500ఉన్న సభ్యత్వాలు ప్రస్తుతం 36వేలకు చేరుకున్నాయని, ఇందుకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల కుటుంబ సభ్యులతో పెద్ద కుటుంబంగా తమ పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతటి విజయాలను సొంతం చేసుకునేందుకు కృషిచేసిన తమ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, ఐటి వింగ్ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ శివకృష్ణ, చైతన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నూనత కార్యాలయంలోఅన్నీ ఏర్పాట్లుచేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జమీర్ , లాయర్ శ్రీరామ్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న సివిల్ కోర్టు జడ్జి



**ఉదయగిరి,ఆగష్టు 7,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గంగిరెడ్డి పల్లె గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శివ కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో ఉదయగిరి సివిల్ కోర్టు జడ్జి జె అంజయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అనారోగ్యాలను దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు.ఎవరైన అనుకోకుండా అనారోగ్యం పాలైతే వెంటనే సంబంధిత శాఖకు చెందిన సిబ్బందిని సంప్రదించి వారికి తమ అనారోగ్య కారణాలను వెల్లడించాలని మందులు వాడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య సేవల కంటే మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్నాయని డాక్టర్లు ఎంతో ప్రేమతో ప్రజల పట్ల వైద్యాన్ని అందిస్తూ ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ కల్పనా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షుగర్ బీపీ ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు నెలలో రెండుసార్లు తమ సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచిత పరీక్షలు నిర్వహించుకొని డాక్టర్ల సూచనల మేరకు మందులు వాడాలని అన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని అలసత్వం చేయవద్దని అలా చేసిన ఎడల మరింత అనారోగ్యం అయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి రామారావు ఏఎన్ఎం ఆశా వర్కర్లు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన టిడిపి నేతలు



**వింజమూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త :** వింజమూరు తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ హమీద్‌ను వింజ మూరు టిడిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ మండలం లోని భూసమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి కోడూరు నాగిరెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మెన్ దంతులూరి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు, బూత్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు , బిసి నాయకులు నీలం పెరుమాళ్ళు, ఏగినేని నాగేశ్వరరావ్, రమణయ్య, శ్రీను పాల్గొన్నారు.

## వలేటివారిపాలెం తహసిల్దార్‌గా అబ్దుల్ అమీమ్

**వలేటివారిపాలెం ఆగష్టు 7, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం తహసిల్దార్‌గా షేక్ అబ్దుల్ అమీమ్ విధుల్లో చేరారు. ఈయనను డిప్యూటీ తహసిల్దార్ విజయ కుమార్, జూనియర్ సహాయకులు సింగయ్య తదితరులు పుష్పగుచ్చంతో స్వాగతించారు.మండలంలో పలు సమస్యలు ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల అనంతరం చౌకదుకాణాల డీలర్లు మారు ప్చేర్పులు కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు.ఎన్నికల సందర్భంగా పలు రెవిన్యూ సమస్యల సజావుగా పరిష్కారానికి నోచుకోలేదు.వీటి పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## గిరిజన కాలనీలో అధికారుల పర్యటన



**కోవూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో బుధవారం జిల్లా ఇన్‌చార్జి గిరిజన సంక్షేమాధికారి పరిమళ, కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో రామాంజనేయులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆ కాలనీలో ఐదు సర్వే బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటికి వెళ్లి ఆ ఇంటిలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు,ఉన్నాయా.. ఇంకా ప్రభుత్వానికి సంబంధంచి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఈ అధికారుల బృందం నిశిత పరిశీలన చేపట్టారు. ఈ నెల 10వ తేది ఆదివాసి దివాన్ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ గిరిజన కాలనీలో ఇంటింటికి వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. మొత్తం మీద ఈ నెల 10వ తేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక ప్రముఖ వ్యక్తి ఈ కాలనీకి రానున్నట్లు సమాచారం. ఈ మేరకు అధికారుల బృందం బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కాలనీలోనే ఉండి కాలనీకి సంబంధించిన ప్రత్యేక నివేదికను కూడా రూపొందించారు.ఈ పరిశీలనలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఏపీవో జ్యోత్స్న, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఉన్నారు.

## మూడు రోజుల పాటు శిక్షణా శిబిరాలు



**కోవూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 8వ తేది నుంచి మూడు రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, తదితర అంశాలపై అవగాహన శిక్షణా శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా శిబిరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా ఖర్చు పెట్టాలి, పారిశుధ్యం, మంచినీటి వసతి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## బంగారు పతక గ్రహీతకు సన్మానం



**కోవూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త :** పాలకొల్లులో ఈ నెల 4వ తేది జరిగిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో నలగట్ల వంశీ 80-85 కేటగిరిలో బంగారు పతకం సాధించారు. దీంతో పాటు చాంపియన్ ఆఫ్ చాంపియన్స్‌లో ఫస్ట్ రన్నరప్‌గా కప్పును కూడా సాధించారు. ఈ మేరకు వంశీని హైటెక్ జిమ్ అధినేత ఎం. ప్రసాద్ పుష్పగుచ్చంతో అభినందించి రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి హైటెక్ జిమ్‌కు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## ఏపీలో అమృత్ భారత్ పథకంలో ఎంపికైన రైల్వే స్టేషన్ల పరిస్థితి ఏంటి?

### లోక్ సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న



**నెల్లూరు రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుధవారం లోక్ సభలో అమృత్ భారత్ స్టేషన్ పథకంపై పలు ప్రశ్నలు వేశారు. ఈ పథకం కింద జిల్లాల వారీగా పునర్నిర్మాణానికి ఎంపికైన రైల్వే స్టేషన్ల వివరాలు తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా విజయనగరం, నెల్లూరు జిల్లాల్లో ఈ స్టేషన్ల అభివృద్ధికి కేటాయించిన, పంపిణీ చేసిన మొత్తం నిధులు ఎన్నని ప్రశ్నించారు. అలాగే విజయనగరం, నెల్లూరు జిల్లాలో ఈ పథకం కింద పునర్నిర్మాణానికి ఆమోదించబడిన నిర్దిష్ట ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ఈ పునర్నిర్మాణ ప్రాజెక్టుల అమలులో జాప్యాలు వాటికి గల కారణాలు తెలియజేయాలని కోరారు. భవిష్యత్తులో ఈ జిల్లాల్లో అదనపు స్టేషన్లను ఈ పథకం కింద చేర్చే ప్రణాళికలు ఉన్నాయా అని వివరాలు కోరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. భారతీయ రైల్వేలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం అమృత్ భారత్ స్టేషన్ స్కిమ్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. స్టేషన్లలో సౌకర్యాల మెరుగుదల, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, లిఫ్ట్/ ఎస్కలేటర్లు, ప్లాట్ఫాం సర్ఫేసింగ్, కవర్ ఓవర్ ప్లాట్ఫామ్, పరిశుభ్రత, ఉచిత వై ఫై, వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ వంటి పథకాల ద్వారా స్థానిక ఉత్పత్తులకు కియోస్కు, మెరుగైన ప్రయాణీకుల సమాచార వ్యవస్థలు వంటి సౌకర్యాలను మెరుగుపరచడానికి మాస్టర్ ప్లాన్లను రూపొందించి దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి స్టేషన్‌లో అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, బిజినెస్ మీటింగ్‌ల కోసం నామినేటెడ్ స్థలాలు, ల్యాండ్ స్కేపింగ్ మొదలైనవి భవనాన్ని మెరుగుపరచడం, స్టేషన్‌ను నగరం యొక్క రెండు వైపులా అనుసంధానించడం, మల్టీమోడల్ ఇంటిగ్రేషన్, దివ్యాంగులకు సౌకర్యాలు, సుస్థిర పర్యావరణ స్నేహపూర్వక పరిష్కారాలు, బాలాస్ట్ లెస్ ట్రాక్‌ల ఏర్పాటు మొదలైనవి అవసరాన్ని బట్టి, దశలవారీగా ఏర్పాటు చేయడం వంటివి ఈ పథకంలో ఉన్నాయని వివరించారు. జోనల్ రైల్వేలు, ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఉన్న స్టేషన్ల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా ఇప్పటి వరకు ఈ పథకం కింద 1324 స్టేషన్లను ఎంపిక చేసినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 1324 స్టేషన్లలో విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గంలోని బొబ్బిలి జంక్షన్, చీపురుపల్లి, కొత్తవలస, విజయనగరం జంక్షన్ స్టేషన్లు, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని నెల్లూరు స్టేషన్ సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 73 స్టేషన్లను ఈ పథకం కింద అభివృద్ధి చేయడానికి గుర్తించినట్లు వివరించారు. వీటిల్లో ఇప్పటికే బొబ్బిలి జంక్షన్, చీపురుపల్లి, కొత్తవలస, విజయనగరం జంక్షన్, నెల్లూరు స్టేషన్లలో టెండర్లు పలిచి పనులు ప్రారంభించామన్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ రాష్ట్రాల వారీగా ఉండదని, జోనల్ రైల్వేల వారీగా ఉంటుందన్నారు. స్టేషన్ల అభివృద్ధి నిర్వహణ కోసం కేటాయింపుల వివరాలు ప్లాన్ హెడ్ 53 కస్టమర్ సౌకర్యాలు కింద నిర్వహించబడుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024 - 25లో జోనల్ రైల్వేలకు ప్లాన్ హెడ్ 53 కింద కేటాయించిన మొత్తం నిధులు రూ. 15510.75 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలందించే ఈస్ట్ కోస్ట్ రైల్వే, సదరన్ రైల్వే సౌత్ సెంట్రల్ రైల్వే, సౌత్ వెస్ట్రన్ రైల్వే అనే జోన్లకు రూ. 3804.50 ఓట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి, పునర్నిర్మాణం, అప్ గ్రేడేషన్ అనేది ప్రయాణికులు, రైళ్ల భద్రతతో కూడినదని, అందుకే ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం లేకుండా రైళ్లను నడపడం, హై వోల్టేజ్ విద్యుత్ లైన్లకు సమీపంలో చేపట్టిన పనుల కారణంగా ఈ అంశాలకు కాలపరిమితిని సూచించలేమని చెప్పారు. పనులను మంజూరు చేసేటప్పుడు, అమలు చేసేటప్పుడు దిగువ కేటగిరి స్టేషన్ల కంటే అధిక కేటగిరి స్టేషన్లకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## ఈ నెల 9న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్న మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు అర్బన్, ఆగష్టు 7, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పలు శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇప్పటికే నెల్లూరు కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చాలా వరకు దరఖాస్తులు పరిష్కరించిన మంత్రి నారాయణ, ప్రజా సమస్యల పరిష్కారం పై కూడా దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## ఉత్సవ మూర్తులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే దంపతులు





**వింజమూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలోని రామాలయానికి ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి-శాంతకుమారిలు పంచలోహ విగ్రహాలను బుధవారం అందజేశారు. ఉదయాన్నే మర్రిపాడులోని మేకపాటి నివాసంలో ఉత్సవ విగ్రహాలకు పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక వాహనంలో మేళతాళాలతో, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ వింజమూరుకు తరలించారు. కాలనీ ప్రధాన రహదారి నుండి కాలనీవాసులు ఉత్సవ మూర్తులను మేళతాళాలతో ఆలయానికి తీసుకువెళ్ళారు. అనంతరం ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చ రణల నడుమ స్వామివారివిగ్రహాలను ఆలయంలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈసందర్భంగా మేకపాటి దంపతులు మాట్లాడుతూ కాలనీవాసులు గతంలో ఎన్నికల ప్రచార సమయంలో ఈప్రాంతంలో పర్యటించినప్పుడు కాలనీవాసులు ఆలయంలో ఉత్సవ విగ్రహాలు కావాలని కోరగా వారి అభ్యర్థన మేరకు ఇదే విషయమై మాజీ సొసైటీ ఛైర్మెన్ జూపల్లి రాజారావ్ తన దృష్టికి తేవడంతో తాము విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. సీతారాముల ఆశీస్సులు కాలనీవాసులకు మెండుగా ఉండి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. 19న శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని మర్రిపాడులోని తమ నివాసంలో నిర్వహిస్తామని ఈకార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు. కంభం రఘునాథరెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు యాకసిరి భవాని, అల్లూరి వాణి, శ్రీనివాసులు,విజయలక్ష్మి, హరి, చేబ్రోలు వసంతరావ్, గోవిందరెడ్డి, సీతారాముల భక్తమండలి పాల్గొన్నారు.

## ఉదయగిరి తాసిల్దారుగా ఎం సుభద్ర



**ఉదయగిరి,ఆగష్టు 7,ప్రభాతవార్త:** ఉదయగిరి మండల తాసిల్దారుగా ఎం సుభద్ర నూతనంగా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బంది ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి ప్రయత్నిస్తానని తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపతానని అన్నారు.కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ప్రజల పట్ల అంకితభావం కలిగి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా సమన్వయంతో పనిచేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.అయితే గత కొన్ని సంవత్సరాల నుండి పాతుకుపోయిన కొంత మంది సిబ్బంది నూనతంగా వచ్చిన తాసిల్దార్ కు సహకరిస్తారా లేదా అనేది పెద్ద ప్రశ్నని స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో ఒక ఫైలు కదలాలంటే తమ అనుమతి లేనిదే ఫైలు ముందుకు వెళ్లనీయని ఆ పురాతన అధికారులు..తమ బంధువులకు అనునీయులకు తాసిల్దార్ కార్యాలయాన్ని అప్పనంగా అప్పజెప్పి తమ పనులను మాత్రం గుట్టు చప్పుడు కాకుండా చేసుకోపోతున్న వారిని కొత్త తాసిల్దార్ ఎలాంటి మార్గంలో ఉంచుతారో చూడాలి.

## సంగం తిరమనతిప్ప కొండపై స్థల పరిశీలన చేసిన ఆర్‌డిఒ



**సంగం ఆగష్టు 7 ప్రభాతవార్త :** సంగం తిరమనతిప్ప కొండపై బుచ్చిరెడ్డిపాళెం వాటర్ స్కీంకి సంబందించిన వాటర్ ట్యాంకు ఏర్పాటుకు ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత స్థల పరిశీలన చేశా రు. వాటర్ ట్యాంకు ఏర్పాటు కు స్థల సేకరణ విషయంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్ర మంలోఆమెవెంట రెవిన్యూ అధికా రులున్నారు.

## హోంమంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన మోషే



**కందుకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రకటించనున్న ప్రభుత్వ నామినేటెడ్ పార్టీ పదవులలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వారికి అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరడమైందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన హోంశాఖ మంత్రి అనిత తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం 2019 నుంచి 2024 వరకు కుటుంబాలను సైతం పక్కన పెట్టి నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం శాయశక్తుల కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ నామినేటెడ్ పార్టీ పదవులలో అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన చేస్తున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని హోంమంత్రి అనిత చెప్పారని మోషే మీడియాకు తెలియజేశారు. హోంమంత్రి అనితను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్‌కుమార్, ఉలవపాడు మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం నవీన్ ఉన్నారు.

## ఆత్మకూరు తహసిల్దార్‌గా సుధీర్



**ఆత్మకూరు,ఆగస్ట్7,ప్రభాతవార్త :** ఆత్మకూరు నూతన తహసిల్దార్‌గా సుధీర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దారును అభినందించిన డీలర్ సంఘం నేతలు



**కోవూరు ఆగష్టు 7 ప్రభాతవార్త** కోవూరు తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన నిర్మలానంద బాబాను బుధవారంకోవూరు మండల డీలర్స్ అసోసియేషన్ నేత రాష్ట్ర ఉపాధ్యాక్షులు కృష్ణారెడ్డి ఆద్వర్యం లోఆయనను కలిసి శాలువ పుష్పగుచ్చంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకుడీలర్లు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్‌నేతలు ఖుద్దూస్‌బాషా,కృష్ణయ్య, కోటిలింగాలు,శ్రీనివాసులు, బాస్కర్,రవి, సాదిక్ ఉన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ సమావేశం



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 7, ప్రభాతవార్త** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు బలోపేతం చేసి లాభాలబాటలో నడిపించేందుకు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూర్యతేజ సభ్య సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని గాంధీ బొమ్మ వద్ద గల నెల్లూరు జిల్లా సహకార కేంద్రబ్యాంకులో మహాజన సభ సమావేశం జాయింట్ కలెక్టరు సూర్యతేజ అధ్యక్షతన నిర్వహించారు. బ్యాంకు సిఇఒ ఎస్. శ్రీనివాసరావు మహాజన సభ చర్చనీయాంశాలను చదివి వినిపించారు. డిసిసి బ్యాంకు నెల్లూరు 2023 - 24 వార్షిక నివేదిక, లాభనష్టాల ఖాతా, ఆడిటింగ్ పట్టికలు, 80 పిఎసిఎస్ సభ్య సంఘాల పనితీరును వివరించారు. అనంతరం జేసి సూర్యతేజ మాట్లాడుతూ నష్టాల్లో వున్న 51 పిఎసిఎస్ సంఘాలను లాభాలబాటలో తసుకురావడానికి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాపథకం పిఎసిఎస్‌సంఘాల కంప్యూటరీకరణ వేగవంతంగా చేసి అక్టోబరు 2 నాటికి అన్ని పిఎసిఎస్‌లు కంప్యూటరీకరణ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని 78 పిఎసిఎస్‌లలో ఎరువుల వ్యాపారం చేయాలని, రైతులకు విరివిగా సరఫరా చేయాలన్నారు. పిఎసిఎస్‌లు ఆదాయం పెంపుదలకు కామన్ సర్వీసు సెంటర్ల ద్వారా ఆన్‌లైన్ సేవలు, పెట్రోలు బంకుల ఏర్పాటు జనరిక్ మెడికల్ షాపులను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పూర్తికాబడిన 43 బహుళ ప్రయోజన సౌకర్య గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ 2047 విజన్ డాక్యుమెంటరికి అనుగుణంగా డిసిసి బ్యాంకు,పిఎసిఎస్‌ల విజన్‌డాక్యుమెంటరిని రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, నాబార్డు జిల్లా మేనేజర్ బాబు, సహకార శాఖ అధికారులు రాజా రవిశేఖర్, తిరుపతయ్య, అంజిరెడ్డి, సరిత, డిసిసి బ్యాంకునకు అనుబంధంగా వున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అఫిషియల్ పర్సన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## పాతపాళెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**బిట్రగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త** : బోగోలు మండలం జువ్వలదిన్నె సెక్టార్ పరిధిలోని పాతపాళెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వల దిన్నె సెక్టార్ సూపర్‌వైజర్ బి.వి. సుభాషిణి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను గురించి తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఎఎన్‌యం హరిత, ఎంఎల్‌హెచ్‌వో జ్యోత్స్న, సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు సంఘం ఆధ్వర్యంలో కామాక్షి నాయుడికి ఘన సన్మానం



**కందుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త** : శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం మహోత్సవం, ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధుల విజయోత్సవ సన్మాన సభ బుధవారం గుంటూరులో అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో అఖిల భారత కాపుల సంఘాల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. కందుకూరు నియోజకవర్గం కాపు బలిజ సంక్షేమ సేన కందుకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కామాక్షి నాయుడు ని ఆహ్వానించడం జరిగింది. ముందుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పట్టాభిషేకం నిర్వహించి, తదుపరి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కాపు సంఘం నాయకులు కాపుల కోసం కృషి చేస్తున్న కామాక్షి నాయుడును శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు లింగసముద్రం హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**లింగసముద్రం(కందుకూరు), ఆగస్టు 7, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు సాఫ్ట్ బాల్ ఆటలో రాణించడంతో స్టేట్‌కు సెలెక్ట్ అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు తెలిపారు. బుధవారం రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్‌కి ఎంపికైన వెంకటేష్, ప్రతిమలను పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల 6వ తేదీన ఒంగోలులోని ఏబీఎం కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా పోటీలలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెలక్షన్‌కి పాఠశాల నుండి వీరిద్దరూ ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండయ్య, పీఈటీ మంగతాయారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితులను ఆదుకోవాలి : శేషమ్మ



**విడవలూరు, ఆగస్టు7, ప్రభాతవార్త** : విడవలూరు దళిత గిరిజనులను ఆదుకోవాలని దళిత నాయకురాలు పల్లం శేషమ్మ వెల్లడించా రు. బుధవారం దళిత కాలనీలో ప్రజా సమస్యలపై ఆరా తీసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది పదిహేను ఏళ్ల నుండి స్థలాలు ఇల్లు లేక దళితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని కోవూరు ఎమ్మెల్యే గుర్తించి ఆదుకోవాలని కోరారు.

## తల్లిపాలల్లోనే వ్యాధినిరోధక శక్తి : సునీత



వలేటివారిపాలెం ఆగస్టు 7, ప్రభాతవార్త తల్లిపాలల్లో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని వలేటివారిపాలెం అంగన్‌వాడీ సెక్టార్-2 సూపర్‌వైజర్ కె.సునీత అన్నారు. ఇందులో బిడ్డలకు అవసరమైన విటమినులు పుష్టిగా ఉంటాయన్నారు. ఈ నెల 1నుంచి జరుగుతున్న తల్లిపాలవారోత్సవాలను బుధవారం బొంతవారిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్‌వైజ్ సిబ్బందితోపాటు పలువురు తల్లులు, గర్భవతులు హాజరయ్యారు. ఈ సందర భంగా సునీనత మాట్లాడుతూ డబ్బాపాలను త్రావించడం వలన కలిగే అనర్దాలను వివరించారు. ఉజ్వల భవిష్యత్ కలిగిన తమ బిడ్డలకు ప్రాధమిక దశలోనే మంచి బలవర్ధకమైన తల్లిపాలును త్రావించాల్సి న ఆవశ్యతను గుర్తించాలని ఆమె తల్లులకు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంకు పలువురు కార్యకర్తలు గర్భవతులు హాజరైనారు.

## వరి పంట పరిశీలన



విడవలూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త : విడవలూరు గ్రామంలోని వరి పొలాలను బుధవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కాండం తొలుచు పురుగును ప్రతి ఒక్క రైతు గమనించాలి. దానికి సంబంధించి లీటర్ నీటికి 200 గ్రాములు చొప్పున కార్మోహైడ్రోక్లోరైడ్ పిచికారి చేసి వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణకు ఆకు ముడతల పురుగుకు నివారించే ముందు అని రైతులకు తెలియజేశారు. అదే విధంగా రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి కార్యకర్తను సంప్రదించాలి



**విడవలూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త:** మండలం ముదివర్తి గ్రామం ఉప్పర తోపు బుధవారం అంగన్వాడి సెంటర్లో జాతీయ తల్లిపాలు వారోత్సవాలు భాగంగా సూపర్వైజర్ రమణి ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఆకుకూరలు పండ్లు తప్పనసరిగా తీసుకోవాలని వాటి వలన బిడ్డకు ఆరోగ్యం తల్లికి కలుగుతుందని అదేవిధంగా క్రమం తప్పకుండా అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులకు చెప్పే విధానం మందులు క్రమం తప్పకుండా వాడాలని వారిని తప్పకుండా సంప్రదించాలని సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తిరుపతమ్మ, శారద, హేమలత, లావణ్య, సీనమ్మ, సులోచనమ్మ. మహిళా సిబ్బంది పి.లక్ష్మి, ఆయాలు తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల్ నివేదిక సిఫార్సులన్నింటిని అమలు చేయాలి




కందుకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త మండల్ కమీషన్ నివేదికలోని అంశాలన్నింటిని అమలు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్‌రావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మండల్ కమీషన్ నివేదిక సమర్పించి ఇరవైఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా కందుకూరు బీటీఏ డివిజన్ కార్యాలయంలో బుధవారం మండల్ డే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన మోహన్‌రావు మాట్లాడుతూ మండల్ కమీషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్, మండల్ సుదీర్ఘ విచారణ అనంతరం తన యొక్క నివేదికలో బీసీలకు సంబంధించిన నలభై అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను 1980లో సమర్పించారు. దాదాపు పది సంవత్సరాలు పక్కన పెట్టిన కేంద్ర ప్రభుత్వాలు 1990లో వీపీసింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమీషన్ అమలుకు నిర్ణయం తీసుకున్నప్పటికి విద్యా ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ 27 శాతం కల్పిస్తూ ఒకే అంశాన్ని మాత్రమే అమలుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. మొత్తం నివేదికలోని అంశాలన్నింటిని అమలు చేయటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ ఈ రోజున కుల గణన చేయటం ద్వారా మాత్రమే బీసీల సమగ్రాభివృద్ధి జరుగుతుందని కనుక వెంటనే దేశ జనాభా కుల గణన చేయాలని కోరారు. లింగ సముద్రం మండల ప్రధాన కార్యదర్శి పర్రే వెంకటరావు మాట్లాడుతూ మండల్ కమీషన్ చైర్మన్‌గా బిందేశ్వరి ప్రసాద్ మండల్ దేశంలో సుదీర్ఘంగా పర్యటించి బీసీల అభ్యున్నతి కొరకు అనేక సంస్కరణలను నివేదిక రూపంలో అందించిన ఆగష్టు 7వ తేదీన మండల్ డేగా నిర్వహించాలని చెప్పారు. సీనియర్ నాయకులు టి.గంగయ్య అధ్యక్షతన జరిగిన ఈనాటి మండల్ డే కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కొప్పులు ఆదాము, కరేటి వెంకటేశ్వర్లు, సన్యాసి మాల్యాద్రి, బ్యాంసప్ వెంకటరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ హ్యాండ్లూమ్స్‌డే




**ఉలవపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త** ఉలవపాడు జీవీఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ హ్యాండ్లూమ్స్‌డే బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎల్ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమల యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత మరియు అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యు.ఎ.సీ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ మానిక్యరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్‌ఘర్ తిరంగ పై ర్యాలీ



**అనంతసాగరం, ఆగస్ట్7, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన అనంతసాగరం లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఆజాధిక అమృత ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగాహర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిమీద మూడురంగుల జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. హర్‌ఘర్ తిరంగాపై ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతికి మించి పొగాకు ఉత్పత్తి అనర్ధం : రీజనల్ మేనేజర్



**వలేటివారిపాలెం ఆగస్టు 7, ప్రభాతవార్త** పొగాకు బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగుచేయాలని పొగాకు బోర్డు ప్రకాశం, నెల్లూరు జిల్లాల రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు పొగాకు రైతులకు సూచించారు. అదనంగా బ్యారన్‌లు నిర్మించొద్దని, పరిమితికి మించి పొగాకు చేయొద్దని రైతులుకు విజ్ఞప్తిచేశారు. అనుమితికి మించి సాగుచేసి అనర్ధా లను కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ మార్కెట్‌లో రైతులకు అనుకూల పరిస్థితులు నెలకొనడంతో పొగాకు క్వింటాల్‌కి రూ.35,800లుధర పలికిందన్నారు. ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందన్న ఆశతో పరిమితికి మించి సాగుచేయవద్దొ న్నారు. అంతర్జాతీయ మార్కెట్, వాతావరణ పరిస్థితులు ఎల్లపుడు అనుకూలంగా ఒకే రకంగా ఉండకపోవొచ్చన్నారు. కావున బోర్డు అనుమతి మేరకే పొగాకు పండిస్తే ఒడిదుడుకులు ఉండవన్నారు. బుధవారం ఆయన తన అధికార పర్యటనలో బాగంగా పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పొగాకు బోర్డు పరిధిలో వలేటివారిపాలెం, లింగసముద్రం, కందుకూరు తదితర మండలాల్లోని 53గ్రామాల్లో 2149బారన్‌లు అనుమతించామన్నారు. అదేవిధంగా 2930మంది రైతులు 6908హెక్టార్లులో పొగాకు ఉత్పత్తి చేయాల్సి ఉందని వివరించారు. గత ఏడాది 7.8మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తికి అనుమతి ఉండగా 5.1మిలియన్ పొగాకు అదనంగా పండించినట్లు తెలిపారు. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఏ గ్రేడ్‌పొగాకు క్వింటాల్‌కి రూ.35,800లు లాస్ట్‌గ్రేడుకి రూ.20,500లు ధర పలికిందన్నారు. అని న గ్రేడుల పొగాకుకు సరాసరిన క్వింటాల్‌కి రూ.25,400లు మద్దతు ధర లభించిందని చెప్పారు. పొగాకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు తాటికొండ వెంకటరమణయ్య మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్పత్తి వ్యయం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. పొలం కౌలు, బారన్ కౌలు, దుక్కి, నారు. నీరు, ఎరువులు, సేద్యం మందులు, కూలీలు, బ్యారన్ కాల్పు, డ్రైవరు గ్రేడింగు, రవాణా తదిర ఖర్చులుకు గానూ ఎకరాకి రూ.2.58లక్షలు దాకా వెచ్చించాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఈ నేపద్యంలో రైతులు అధికారుల సలహాలు సూచనలు పాటించాలని ఆయన రైతులకు విజ్ఞప్తిచేశారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ 9న నెల్లూరుకి రాక



**నెల్లూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడఉతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు చేనేత వస్తువులు కొనుగోలు చేయాలని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ 9వ తేది ఉదయం 9 గంటలకు మెడికవర్ హాస్పిటల్ దగ్గర నుంచి రిసీవ్ చేసుకుని, నేరుగా పెద్దాసుపత్రిలో 9.30 గంటలకు డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభం చేస్తారు. ఆ తరువాత 10 గంటలకు కిలారు తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో కార్యకర్తలతో సమావేశం ఉంటుందని మధ్యాహ్నం 1 గంట కార్యకర్త గృహ ప్రవేశంకి హాజరౌతారు. అనంతరం పెద్ద ఆసుపత్రిలోని అధికారఉలతో 3 గంటలకు రివ్యూ మీటింగ్ ఉంటుందని, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఉంటారని, ఎవరైనా సమస్యల మీద వచ్చి కలవచ్చని అనంతరం పెళ్లి ఫంక్షన్‌కి హాజరై 8 గంటలకు ధర్మవరం బయలుదేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, నమమి గంగి కన్వీనర్ మీడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయ్ కుమార్, ఎర్రబోలు రాజేష్, ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, పెంచలయ్య, కోవూరు ఇంచార్జి ఇండ్ల రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జి ముక్కు రాధాకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశోక్ నాయుడు, తిరుపతి బిజేవైఎం జిల్లా ఇన్చార్జి లెక్కల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు మస్తానయ్య, వీరాస్వామి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజన కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖవరం : నలదలపూరు మధ్య లింకురోడ్డులేక ప్రజల ఇక్కట్లు



**వలేటివారిపాలెం ఆగస్టు 7, ప్రభాతవార్త** : మండంలోని శాఖవరం -నలదలపూరు మధ్య లింకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతు న్నా రు. ఈ రోడ్డు ఏర్పాటు విష యం 'అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని' ఉందన్న చందంగా మారింది. అవసరంతో పాటు అన్ని వసతులు, వనరులు ఉన్నప్పటికిని నిర్వహకులు మధ్య సమన్వయం లోప ము ఈ రెండు గ్రామాల ప్రజలకు శాపంగా మా రింది. స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతీసుకొని ఈ రోడ్డు ఏర్పాటుకు కృషిచేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

**వివరాల్లోకి వెళితే** : మండలంలోని నలదలపూరు, శాఖవరం గ్రామాలు సుమారు 3కి.మీ దూరంలో పక్కపక్కనే ఉన్నాయి. ప్రజలంతా బందుమిత్రులే. ప్రజలు పొలాల్లో గల కాలిబాట ద్వారా రాకపోకలు చేస్తుంటారు. వర్షాకాలమైతే పొలాలగట్లే ఆదారం. వ్యవసాయం, బ్యాంకు, బందుత్వం తదితర అవసరాల దృష్ట్యా నిత్యం ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు జరుగుతుంటాయి. ఈ 3.కి.మీ దూరం లింకురోడ్డు ఏర్పాటుచేస్తే మండల కేంద్రమైన వలేటివారిపాలెం వెళ్లడానికి ఈ గ్రామాలతోపాటు కలవళ్ల, కొండారెడ్డిపాలెం గ్రామాల ప్రజలుకు చాలా ఉపయోగం. శాఖవరం, కొండసముద్రం, ఉప్పలపాడు మీదుగా వెళ్తే కేవలం 15కి.మీ.తో మండల కేంద్రం చేరొచ్చు. ప్రస్తుతం కందుకూరు మీదుగా సుమారు 45కి.మీ దూరం ప్రయాణిస్తున్నారు. దీంతో అధిక వ్యయప్రయాసలతోపాటు సమయం, డబ్బు అదనంగా వెచ్చించాల్సి వస్తుంది.

**సమస్య ఏంటంటే** : రైతులు పట్టాపొలాల్లో నుంచి రహదారి వేయాలి. ఇందుకోసం రహదారికి అవసరమైనమేర పొలాన్ని దారికి ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం గత ప్రభుత్వహయాంలో చేసిన భూసమీకరణ ప్రయత్నాలు కొంతమేర సపలీకృతం అయ్యాయి. రూ.3లక్షలు మంజూరైనాయని సొసైటీ అధ్యక్షుడు రమేష్ తెలిపారు. అయితే రైతుల్లో కొంత సమన్వయం లోపి ంచింది. ఒకరిద్దరు సహకరించలేదు. దీంతో తాత్కాలికంగా వాయిదా పడింది. ఆ తరువాత ఆ డబ్బును కొండసముద్రం వైపు రోడ్డుకు మళ్లించారు. సమస్య సమస్యగానే మిగిలిపోవడంతో రైతులకి ఇబ్బంది తప్పలేదు. తదుపరి గ్రామ టీడీపీనేత వడ్లమూడి శివయ్య ఆధ్వర యంలో పలువురు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. చెరువుకట్టనుంచి కొంతదూరం రైతులవిరాళాలతో రహదారి ఏర్పాటుచేశారు. దీంతో తాత్కాలికంగా కాలం గడుపుతూ ఉన్నారు.

**కృషిచేస్తా:** టీడీపీనేత శివయ్యలింకు రోడ్డు ఏర్పాటుకు కృషిచేస్తానని టీడీపీ నేత వడ్లమూడి శివయ్య అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు గ్రామపెద్దల రైతుల, సమన్వయం, సహకారంతో త్వరలో సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

**ఇపుడేమి చేయాలంటే** : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతీసుకుంటే చాలాకాలంగా పెండింగులో ఉన్న సమస్య వెంటనే పరిష్కారం అవుతుంది. తద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఎమ్మెల్యేకి మంచి పేరు వస్తుంది. రైతులు అంతా సానుకూలంగానే ఉన్నారు. వారిని సమన్వయపరచాలి. వారిని పిలిచి మాట్లాడితే సమస్య సానుకూలంగా ముందుకు వెళ్తుంది. ప్రభుత్వ నిధులు లేదా గ్రామస్తుల విరాళాలతోనైనా సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని టీడీపీ నేత వడ్లమూడి శివయ్య అన్నారు.

## సచివాలయాలపై అజమాయిషీ లోపభూయిష్టం




**వలేటివారిపాలెం ఆగస్టు 8, ప్రభాతవార్త** : మండలంలో సచివాలయ వ్యవస్ద పనితీరు అధ్వానంగా ఉంది. అజమాయిషీ లోపభూయిష్టంగా ఉంది. ఉన్న తాధికారులు అశ్రద్ధ, స్దానిక అధికారులు నిర్లక్ష్యం వలన సిబ్బంది ఎవరికి వారే యమునా తీరా అన్న చందంగా తయారైంది. పలువురు సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించడంలేదు .సేవాభావం, చిత్తశుద్ధి, అంకితబావం, చుక్కాని వేసి చూసిన ఎక్కడా కనిపించదు. మొక్కుబడిగా రావడం కాసేపు కూర్చొని ఫోన్ మాట్లాడుకొని వెళ్లి పోతుంటారు. గ్రామస్తుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారన్న అపవాదులు ఉన్నాయి. గ్రామల్లో ప్రజలు సచివాలయ సిబ్బంది పనితీరును అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**15సచివాలయాలు** : మండలంలో 15 సచివాలయాలు ఉన్నాయి. వీటికి బ్రహ్మాండమైన భవనాలు నిరి మ్ంచారు. సుమారు 500రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఉద్దేశ్యంతో ప్రతి 2వేల జనాభాకి ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు వెచ్చించి భవనాలు నిరి మ్ంచారు. పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంటు, వీఆర్వో, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, వ్యవసాయ అసిస్టెంట్, ఉద్యానవన అసిస్టెంటు, సర్వేయర్, మహిళాపోలీసు ఇలా అన్నిశాఖల ప్రతినిధులుగా ప్రతి రెగ్యులర్ ప్రాతిపదికన నియమించారు. వాస్తవానికి డిజిటల్ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంటు మాత్రమే అధికశాతం సచివాలయాల్లో కనిపిస్తారు. మిగిలిన వారిలోచాలామంది ఎపుడు వస్తారో..ఎపుడు పోతారో... ఎక్కడ ఉంటారో తెలియని పరిస్దితి.

**చాలినంతపనిలేదు:** ప్రతి 2వేల మందికి ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. వీరంతా వారికి కేటాయించిన సచివాలయాల్లో ఉండి, ఆయా గ్రామాలలో వివిధశాఖల ప్రతినిధులుగా వ్యవహరించాలి. వాస్తవానికి ఆచరణలో సచివాలయాల్లో చాలినంత పనిలేదు. వీరికి అక్కడే కూర్చొని చేసెంత పని ఉండదు. క్షేత్రస్దాయిలో పరిస్దితిని గమనించకుండా గత ప్రభుత్వం చేసిన తప్పిదంగా పలువురు వాఖ్యానిస్తున్నారు. అదే నాలుగైదు సచివాలయాలకు ఒకరిని కేటాయిస్తే చాలినంత పని ఉండే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు. ఉదాహరణకు వెల్ఫేర్ అసిస్టెంటు సామాజిక పించను గురి ంచి సేవలు చేయాల్సి ఉంది. ఈ పని ఒకటి రెండు రోజుల్లో పూర్తివుతుంది. మిగిలిన రోజుల్లో సమయంలో ఖాళీగా ఉంటారు. దీంతో ఆయాశాఖల అధికారులు వీరిని ఇతరత్రా పనులు పురమాయిస్తారు. ఇందులో బాగంగా ఇంజనీరింగు అసిస్టెంట్లను డిప్యూటేషన్‌పై ఏఈ ఆఫీసుకు వెళ్తున్నారు. బడేవారిపాలెం హౌసింగు అసిస్టెంటుకు మండల ఇన్‌చార్జి విధులు అప్పగించారు. అదేవిధంగా ప్రతి శాఖకు చెందిన ఉద్యోగి ఆయా శాఖాధికారి పర్యవేక్షణలో ఉంటారు. దీంతో ఆ ఉద్యోగి సచివాలయం, లేదా సంబందిత శాఖాధికారి కార్యాలయం లేదా క్షేత్రస్దాయిలో ఉండాల్సి వస్తుంది. అయితే ఈయన ఎక్కడ ఉంటారో ఎక్కడ ఉండరో తెలియని పరిస్దితి.

**అల్లాడుతున్న సిబ్బంది** : సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, సంబందిత శాఖాధికారి, ఎంపీడీల పర్యవేక్షణలో ఉన్నారు. సెలవు పెట్టాలన్నా ముగ్గురి అనుమతి పొందాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. సచివాలయాల్లో విధుల నిర్వహణకు అవసరమైన డివైసీలు, ప్రింటర్‌లు, స్టేషనరీని సరఫరా చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పించన్లు 1వ తేదీనే పంపిణీచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది. క్షేత్రస్దాయిలో డివైసీల కొరత వెంటాడుతుంది. అందుబాటులో ఉన్ న రెండు మూడు డివైసీలుతో పంపిణీలో జాప్యం జరుగుతుందని సిబ్బంది వాపోతున్నారు. ఉన్నతాధికారులుతోపాటు పాలకులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తెలుగుదేశంలో చేరిన గుడ్లూరు సర్పంచ్



**కందుకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త** వైసీపీ మద్దతుతో గుడ్లూరు పంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన పాలకీర్తి శంకర్ బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. సర్పంచ్‌తో పాటు 3వ వార్డు మెంబర్ పాలకీర్తి మురళి, పాలకీర్తి బ్రహ్మయ్య, రాజశేఖర్, సురేష్, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, పేరం సుబ్బారావు, వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, దేవరకొండ చిన్న వెంకయ్య, చినలాటరిపి గ్రామానికి చెందిన మొగిలి ఆంజనేయులు కూడా పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని, అదే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి దామా వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నగడ్డ రవణమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవయ్య, జంపాని ప్రసాద్, కోకా చిరంజీవి, చిత్తారి మల్లిఖార్జున, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

